ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 371 ★★ Telephone : 1343

ప్రాసెస్
బ్లాకులు
ఆటోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120328

చందారేట్లు

	సింగిల్ కాపీ	రోజువారీ
	ఒ. కా.	ఒ. కా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ .
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 321 | విజయవాడ, జూన్ 3, 1963 సోమవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

సరిహద్దుల రక్షణ పట్ల భారత ప్రభుత్వం అప్రమత్తత

చైనా సేనను పెద్ద ఎత్తున సమీకరించిన విషయం ప్రభుత్వానికి తెలుసునని మంత్రి ప్రకటన

చైనీయుల ఉద్దేశాలను మనము విశ్వసించ జాలమని కూడా శ్రీ చవాన్ వివరణ

డార్జిలింగ్, జూన్ 2—

చైనా సైన్యాలు సరిహద్దుపై భారీ ఎత్తున కేంద్రీకరించబడినవనే విషయం ప్రభుత్వానికి తెలుసునని, మనం అప్రమత్తులమై వున్నామని కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ తెలిపారు.

"చైనీయులను విశ్వసించలేము. కాగా ప్రమాదం ఎల్లప్పుడు వుంటుంది. వారి ఉద్దేశాలు మనకు తెలియవు" అని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

హిమాలయ పర్వతారోహక శిక్షణ సంస్థ యాభయి అనే డ్యేయాన్ని ఆచరణలో పెట్టాలని ఆయన అన్నారు.

హిమాలయ పర్వతారోహణ సంస్థ స్వర్ణోత్సవం సందర్భంలో కేంద్ర మంత్రి శ్రీ చవాన్ ప్రసంగిస్తూ, పర్వతారోహణ విషయంలో వంద విద్యార్థినులు, విద్యార్థులు ప్రదర్శించిన సాహసోపేత వైఖరి పర్వతారోహణ ప్రదర్శించేటట్లు ప్రోత్సహించడానికి కృషి చేయాలని సూచించారు.

ఈ సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పర్వతారోహణ విషయంలో శిక్షణ యివ్వడం ఇదే ప్రారంభమని, ఒక శిఖరాగ్రంనుంచి మరొక శిఖరాగ్రానికి ఒక విజయాన్నుంచి మరొక విజయానికి అనే ధ్యేయాన్ని ఆచరణలో పెట్టాలని ఆయన అన్నారు.

ఎవరెస్టు విజేత శ్రీ టెన్‌సింగ్ నార్కేను ఆయన అభినందించారు పర్వతారోహణలో శ్రీ నార్కే మార్గదర్శకుడని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

దేశంలోని యువతులు, యువకులతో పాటు సాహసోపేతంగా ముందుకు రావడం ముదావహమని ఆయన వివరించారు.

హిమాలయ పర్వతారోహణ సంస్థ చిహ్నమైన "మంచు గొడ్డలి" ముద్రగల పతకాలను ఈ సంస్థలో ప్రాథమిక శిక్షణ పొందిన 32 మంది స్త్రీలకు, అధునాత శిక్షణ పొందిన మరి తొమ్మిది మందికి ప్రదానం చేశారు.

రాష్ట్ర గవర్నర్ కుమారి పద్మజా నాయుడు ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షతవహిస్తూ, దేశ రక్షణలో అసువులు బాసిన సైనికులకు జోహారులు అర్పించారు.

దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు ఎట్టిత్యాగానైన చేయడానికి సంసిద్ధులైన యువకులకు పర్వతారోహణలో శిక్షణ యివ్వడం ఈ సంస్థ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ

మూడురోజులపాటు విశ్రాంతి నిమిత్తం డెహ్రాడూన్‌రాక

డెహ్రాడూన్, జూన్ 2— ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడ మూడు రోజులపాటు విశ్రాంతి తీసికొంటారు.

శ్రీమతి ఇందిరా గాంధి సమేతంగా ఇక్కడికి వచ్చిన ప్రధాని నెహ్రూకు విమానాశ్రయంలో డెహ్రాడూన్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఏ. పి. దీక్షిత్, ఇండియన్ మిలిటరీ అకాడమీ మేజర్ జనరల్ వండిట్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ప్రధాని నెహ్రూ విమానాశ్రయం నుంచి కారులో ఒయసిరేరి సర్క్యూట్ హౌస్‌కు వెళ్ళారు.

ప్రధాని నెహ్రూ డెహ్రాడూన్‌లో ఎట్టి బహిరంగ కార్యక్రమాలలో పాల్గొనడు.

ఎయిడ్ ఇండియా సంస్థ పారిస్ సమావేశం

సన్నాహాలు చురుకుగా సాగుతున్నవట

సభ్యదేశాలు ఆర్థిక సహాయం విషయంలో మరింత ఉదారంగా వ్యవహరించగల సూచన

లండన్, జూన్ 2—

వచ్చే మంగళవారం ప్రారంభం కానున్న ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశానికి ఇక్కడి ప్రపంచ బ్యాంకి కార్యాలయంలో సన్నాహాలు చురుకుగా సాగుతున్నట్టు తెలియవచ్చింది.

ఈ క్లబ్‌లో సభ్యురాండుగా వున్న దేశంలో యాభైకంటే ఎక్కువ దేశాలు, ఇండియాకు ఏ మేరకు సహాయం చేసివుండవలసి వున్నది తీర్చగలవో ఈ సమావేశంలో ప్రకటించవలసి వున్నది.

పారిస్‌లో ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశం జూన్ 4, 5 తేదీలలో జరుగుతున్నది

వాషింగ్టన్‌లోజరిగిన ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశంలో ఇండియా తరపున భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా పాల్గొన్నారు

శ్రీ ఝా వాషింగ్టన్ సమావేశంలో పాల్గొన్న విదేశ బెల్జియం, ఇంగ్లండ్, ఫ్రాన్సు, నెదర్లాండ్స్ వగైరా జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ దేశాలను సందర్శించి ఇటీవలనే ఇండియా తిరిగి వచ్చారు.

పారిస్ సమావేశంలో ఇండియా ప్రతినిధి పాల్గొనడం లేదని తెలియవచ్చింది.

యూనియన్ కామన్ మార్కెట్‌లో ఇండియా రాయబారిగా వున్న శ్రీ కె. బి. లాల్ సమావేశం జరిగే రోజులలో పారిస్‌లో వుండగలరని పారిస్ సమావేశ ఫలితాలను గురించి ఈయన భారత ప్రభుత్వానికి వర్తమానం పంపగలరని స్కాండినేవియన్ దేశాల తరపున పరిశీలకులు హోదాలో డెన్మార్క్ ప్రతినిధి వాషింగ్టన్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు కాని ఎయిడ్ ఇండియా క్లబ్‌లో స్కాండినేవియన్ దేశాల సభ్యులుగా చేరినట్టయితే ఇతర బహుళ దేశాల సహాయం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ఇతర క్లబ్బులలో కూడా చేరవలసి వుంటుందని, అదనపు తాము చేయగల సహాయం నేరుగానే ఆయా దేశాలకు అందించడం మంచిదని తాము భావిస్తున్నట్టు తెలియవచ్చింది

పారిస్ సమావేశంలో ఇండియాకు రక్షణ సహాయం సమస్య చర్చకు రాదని తెలుస్తున్నది.

పారిస్ సమావేశం జరిగే తేదీలలో ఇండియాకు సహాయం చేసేందుకు సిద్ధంగా వున్న దేశాలు మరింత ఉదారంగా వ్యవహరించగల సూచనలు కనిపిస్తున్నాయి.

సభ్యదేశాలు ఆర్థిక సహాయం విషయంలో మరింత ఉదారంగా వ్యవహరించగల సూచన

సభ్యదేశాలు ఆర్థిక సహాయం విషయంలో మరింత ఉదారంగా వ్యవహరించగల సూచన

లండన్, జూన్ 2—

వచ్చే మంగళవారం ప్రారంభం కానున్న ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశానికి ఇక్కడి ప్రపంచ బ్యాంకి కార్యాలయంలో సన్నాహాలు చురుకుగా సాగుతున్నట్టు తెలియవచ్చింది.

ఈ క్లబ్‌లో సభ్యురాండుగా వున్న దేశంలో యాభైకంటే ఎక్కువ దేశాలు, ఇండియాకు ఏ మేరకు సహాయం చేసివుండవలసి వున్నది తీర్చగలవో ఈ సమావేశంలో ప్రకటించవలసి వున్నది.

పారిస్‌లో ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశం జూన్ 4, 5 తేదీలలో జరుగుతున్నది

వాషింగ్టన్‌లోజరిగిన ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశంలో ఇండియా తరపున భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా పాల్గొన్నారు

శ్రీ ఝా వాషింగ్టన్ సమావేశంలో పాల్గొన్న విదేశ బెల్జియం, ఇంగ్లండ్, ఫ్రాన్సు, నెదర్లాండ్స్ వగైరా జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ దేశాలను సందర్శించి ఇటీవలనే ఇండియా తిరిగి వచ్చారు.

పారిస్ సమావేశంలో ఇండియా ప్రతినిధి పాల్గొనడం లేదని తెలియవచ్చింది.

యూనియన్ కామన్ మార్కెట్‌లో ఇండియా రాయబారిగా వున్న శ్రీ కె. బి. లాల్ సమావేశం జరిగే రోజులలో పారిస్‌లో వుండగలరని పారిస్ సమావేశ ఫలితాలను గురించి ఈయన భారత ప్రభుత్వానికి వర్తమానం పంపగలరని

స్కాండినేవియన్ దేశాల తరపున పరిశీలకుని హోదాలో డెన్మార్క్ ప్రతినిధి వాషింగ్టన్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు కాని ఎయిడ్ ఇండియా క్లబ్‌లో స్కాండినేవియన్ దేశాల సభ్యులుగా చేరితే ఇతర బహుళ దేశాల సహాయం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ఇతర క్లబ్బులలో కూడా చేరవలసి వుంటుందని, అదనపు తాము చేయగల సహాయం నేరుగానే ఆయా దేశాలకు అందించడం మంచిదని తాము భావిస్తున్నట్టు

పారిస్ సమావేశంలో ఇండియాకు రక్షణ సహాయం సమస్య చర్చకు రాదని తెలుస్తున్నది

పారిస్ సమావేశం జరిగే తేదీలలో ఇండియాకు సహాయం చేసేందుకు సిద్ధంగా వున్న దేశాలు మరింత ఉదారంగా వ్యవహరించగల సూచన

చైనీయుల ఉద్దేశాలను మనము విశ్వసించ జాలమని కూడా శ్రీ చవాన్ వివరణ

డార్జిలింగ్, జూన్ 2—

చైనా సైన్యాలు సరిహద్దుపై భారీ ఎత్తున కేంద్రీకరించబడినవనే విషయం ప్రభుత్వానికి తెలుసునని, మనం అప్రమత్తులమై వున్నామని కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ తెలిపారు.

"చైనీయులను విశ్వసించలేము. కాగా ప్రమాదం ఎల్లప్పుడు వుంటుంది. వారి ఉద్దేశాలు మనకు తెలియవు" అని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

హిమాలయ పర్వతారోహక శిక్షణ సంస్థ స్వర్ణోత్సవం సందర్భంలో కేంద్ర మంత్రి శ్రీ చవాన్ ప్రసంగిస్తూ, పర్వతారోహణ విషయంలో వంద విద్యార్థినులు, విద్యార్థులు ప్రదర్శించిన సాహసోపేత వైఖరి పర్వతారోహణ ప్రదర్శించేటట్లు ప్రోత్సహించడానికి కృషి చేయాలని సూచించారు.

ఈ సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పర్వతారోహణ విషయంలో శిక్షణ యివ్వడం ఇదే ప్రారంభమని, ఒక శిఖరాగ్రంనుంచి మరొక శిఖరాగ్రానికి, ఒక విజయాన్నుంచి మరొక విజయానికి అనే ధ్యేయాన్ని ఆచరణలో పెట్టాలని ఆయన అన్నారు.

ఎవరెస్టు విజేత శ్రీ టెన్‌సింగ్ నార్కేను ఆయన అభినందించారు పర్వతారోహణలో శ్రీ నార్కే మార్గదర్శకుడని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

దేశంలోని యువతులు, యువకులతో పాటు సాహసోపేతంగా ముందుకు రావడం ముదావహమని ఆయన వివరించారు.

హిమాలయ పర్వతారోహణ సంస్థ చిహ్నమైన "మంచు గొడ్డలి" ముద్రగల పతకాలను ఈ సంస్థలో ప్రాథమిక శిక్షణ పొందిన 32 మంది స్త్రీలకు, అధునాత శిక్షణ పొందిన మరి తొమ్మిది మందికి ప్రదానం చేశారు.

రాష్ట్ర గవర్నర్ కుమారి పద్మజా నాయుడు ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షతవహిస్తూ, దేశ రక్షణలో అసువులు బాసిన సైనికులకు జోహారులు అర్పించారు.

దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు ఎట్టిత్యాగానైన చేయడానికి సంసిద్ధులైన యువకులకు పర్వతారోహణలో శిక్షణ యివ్వడం ఈ సంస్థ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ బొంబాయి ఆగమనం

బొంబాయి, జూన్ 2—ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ నిన్నరాత్రి 9-30 గంటలకు ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు

ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ అమెరికాలో పర్యటన నిమిత్తం వెడుతూ ఇక్కడికి వచ్చారు.

ఇక్కడ సాంతాక్రుజ్ విమానాశ్రయంలో ప్రెసిడెంట్‌కు మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్, ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. జి. బార్వే ప్రభృతులు స్వాగతం చెప్పారు.

హైదరాబాద్‌లోని "గ్రీన్‌లాండ్స్"లో మొన్న దక్షిణ భారత మండల సంఘం సమావేశం జరిగినప్పటి దృశ్యం

త్రివురలో తుపాను బీభత్సం

40 వేలమంది నిరాశ్రయులైనట్టు వార్త

అగర్తలా, జూన్ 2— త్రిపురలో తుపానువల్ల నష్టపడిన దక్షిణ ప్రాంతాలలో గాయపడినవారి సంఖ్య 600 కు పెరిగింది.

ఈ తుపానువల్ల విశేషంగా నష్టపడిన సాబ్‌రూమ్ సబ్ డివిజన్‌లో పదిమంది మరణించారు.

సాబ్‌రూమ్ సబ్‌డివిజన్‌లో మాటికి 90 వందల ఇళ్ళు ధ్వంసం కావడం వల్ల దాదాపు 40వేల మంది నిరాశ్రయులైనారు.

సహాయ కార్యక్రమాలు పెద్దయెత్తున కొనసాగుతున్నాయి. తుపాను వల్ల నష్టపడిన ప్రాంతాలకు ధాన్యం, విత్తనం పరపరా చేస్తున్నారు.

కొలంబో రాజ్యాల కృషి కొనసాగింపుకు సిరిమావో నిర్ణయం

బదుల్లా, జూన్ 2—

ఆసియా ఆఫ్రికా రాజ్యాల కొలంబో మహాసభ తన లక్ష్యాన్ని పూర్తిగా సాధించలేకపోయినప్పటికి, కొన్ని ప్రతిపాదనలను చేయడం ద్వారా, ప్రతినిధి వర్గాలను పంపించడం ద్వారా శాంతి పరిరక్షణకు గణనీయమైన కృషి చేసినదని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార నాయకే నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీ వగకొండవ వార్షిక సమావేశంలో శ్రీమతి సిరిమావో అధ్యక్షోపన్యాసమిస్తూ, కొలంబో మహాసభ లక్ష్యంలో మిగిలిన భాగాన్ని సాధించడానికి తన కృషిని కొనసాగిస్తానని, ఈ ఖండంలో శాశ్వతమైన శాంతి స్థాపనకు యత్నిస్తానని అన్నారు.

తన ప్రయత్నాల కొనసాగింపుకు అవసరమైన సహకారం, హేతువులు ఎంతమాత్రం అటంకం కాబోవని ఆమె చెప్పారు.

వ్యవసాయం, విద్య, పారిశ్రామిక రంగాలలో తన ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని ఆమె సమీక్షిస్తూ, పెట్టుబడిదారీ వ్యవస్థను సోషలిస్టు వ్యవస్థగామార్చడమే తన ప్రభుత్వ ఆర్థిక విధానమని చెప్పారు.

ఈ లక్ష్య సాధనకు తమ సంస్కృతికి మరియు అనుగుణమైన మార్గంలో తాము పయనిస్తున్నామని ఆమె అన్నారు.

విదేశ పాలనానంతర రాజకీయ అభిప్రాయాలు తొలగిపోవి మిశ్రమవాద వ్యవస్థ, విదేశాలనుంచి దిగుమతి అయిన సిద్ధాంతాలకు దేశం కట్టుబడి వుండాలన్న అతివాద వైఖరిని మనం విడనాడాలని ఆమె చెప్పారు.

ప్రతి క్షణమూ అమూల్యమైనది

పట్టుదలతో పనిచేయండి

కెనెడీ కుటుంబానికి రాష్ట్రపతి బహుమతులు

న్యూఢిల్లీ, జూన్ 2—రాష్ట్రపతి రాధాకృష్ణన్ తన అమెరికా పర్యటన సమయంలో ప్రెసిడెంట్ కెనెడీ సతీకి కాంగ్రా చిత్రపటం, కెనెడీ కుమారుడు జాన్ కెనెడీకి కాశ్మీర్ శాలువను బహూకరిస్తారు. ప్రెసిడెంట్ కెనెడీకి భారతీయ తివాచీ ఆయన అందజేస్తారు.

ఎలిజబెత్ రాణికి, ఆమె కుటుంబ సభ్యులకు రాష్ట్రపతి యిచ్చే బహుమతుల వివరాలను ఇంకా ప్రకటించలేదు.

కటాంగా ప్రెసిడెంట్ షోంబేను అరెస్టు చేయడానికి వారంట్‌ను జారీ చేశారన్న వార్తను కాంగో ఉన్నత భద్రతాధికారి అండించినట్టు లియోపాల్డ్‌విల్ వార్త.

"చైనా ప్రమాదం వైదొలగలేదు"

ప్రజలు సర్వసన్నద్ధులై వుండాలని కార్మిక మంత్రి శ్రీ నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 2—

ఆర్థిక పరిస్థితి తొలగలేదని, ప్రజలు మరింత ఐక్యతతో, కష్టించి పనిచేయడం ద్వారా సర్వసన్నద్ధులై వుండాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా రైల్వే పనివారల జాతీయ సమాఖ్య తొమ్మిదవ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవం చేస్తు చెప్పారు.

చైనా దురాక్రమణను ఆయన ప్రస్తావించి, రేపుగాని లేదా ఒక నెలలోగాని లేదా రెండు నెలల తరువరిగాని ఏమి జరుగనున్నదో ఎవరూ చెప్పజాలరని, మన శత్రు తమకు ప్రమాదం వున్నదని అన్నారు.

ప్రతిరోజు దేశాన్ని మరింతగా సన్నద్ధం చేయడానికి కృషిచేయాలని, సైనికరీత్యా సాధ్యమయినంతగా చేస్తున్నామని మనలో నైతిక స్థాయిని నీళ్ళు కార్చేవాటిని తొలగిస్తు, దేశప్రజలు మరింత సమైక్యతతో, కష్టించి పనిచేయడం ద్వారా దేశాన్ని సర్వసన్నద్ధం చేయాలని అన్నారు.

తాము ప్రాతినిధ్యం వహించే విభాగంలో సక్రమంగా పని నిర్వహించేందుకు తోడ్పడాలని శ్రీ నందా రైల్వే పనివారికి హితవు చెప్పారు.

ప్రధాని నెహ్రూ ఈ మహాసభకు ఒక సందేశం పంపుతూ, రైల్వే పనివారు సమర్థతతోను వ్యవహరించాలని మాదిరి చూపారు.

ముసాయిదా తీర్మానాలలో పేర్కొన్న కార్మికుల కోర్కెలను గురించి శ్రీ నందా ప్రస్తావించి రైల్వే బోర్డుతో తాను ఒక్క ఉదయం మాట్లాడానని, పారిశ్రామిక సంబంధం విషయంలో పరిస్థితి సక్రమంగానే వున్నదని వారు తనకో చెప్పారని అన్నారు అయితే ఏదో పొరపాటున్నదని, పారిశ్రామిక వివాదాల పరిష్కార యంత్రాంగం విషయంలో కార్మికులు అసంతృప్తి చెందినట్టు తీర్మానాలలో పేర్కొన్నారని కూడా ఆయన వివరించారు.

రైల్వే బోర్డు అభిప్రాయం సరియైనదే అయినా వారు కార్మిక నాయకులను ఈ విషయంలో ఒప్పించాల్సిన బాధ్యత వున్నదని ఆయన పేర్కొన్నారు సక్రమ అవగాహన వుండాలని, సంశయాలను తీర్చుకొనాలని, తమకేదో అన్యాయం జరుగుతున్నదనే వాతావరణంలో కార్మికులలో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని కలిగించలేమని శ్రీ నందా పేర్కొన్నారు.

పబ్లిక్ రంగం అవశ్యకతాయంగా వుండాలని, ఈ రంగంలోని పరిశ్రమలోని కార్మికులకు ప్రవేటు రంగంలోని పారిశ్రామిక కార్మికులకంటే తక్కువ హక్కులు వుండరాదని ఆయన అన్నారు.

ఆర్థిక పరిస్థితిలో రైల్వే పనివారు చేసిన కృషిని ఆయన అభినందించారు. పదిహేడు వందల కోట్ల రూపాయల పెట్టుబడిగల రైల్వేల సక్రమ నిర్వాహణపైనే మొత్తం దేశపు ఆర్థికాభివృద్ధి ఆధారపడి వున్నదని శ్రీ నందా పేర్కొన్నారు.

ఈ సందర్భంలో ఆయన ఆర్థిక వ్యవహారాలలో మూలసూత్రాలను ప్రస్తావించి,

[మిగతా 7 వ పేజీలో]

అరబ్ సమైక్యంపై ప్రెసిడెంట్ నాసర్‌తో సలాల్ చర్చలు

కయిరో, జూన్ 2—

ఎమెన్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్లా సలాల్ అరబ్ సమైక్యాన్ని గురించి నిన్నరాత్రి ఇక్కడ ప్రెసిడెంట్ నాసర్‌తో చర్చలను ప్రారంభించారు.

శ్రీ సలాల్ నిన్న ఉదయమే ఇక్కడకు వచ్చారు. ఎమెన్ రాజ్యాధికారాన్ని హస్తగతం చేసికొన్న తర్వాత ఆయన అరబ్ రిపబ్లిక్ రావడం యిదే మొదటిసారి.

రాత్రి జరిగిన చర్చలలో అరబ్ రిపబ్లిక్ మంత్రివర్గం సభ్యులు వైస్ ప్రెసిడెంట్ అన్వర్ సదత్ కూడా పాల్గొన్నారు శ్రీ సలాల్ ఇక్కడున్న రెండువారాల కాలంలో కొత్త అరబ్ రిపబ్లిక్‌లో ఎమెన్ చేరే సమస్యను గురించి వివరాలు జరుపుకొనారని తెలుస్తున్నది

ఎమెన్‌చే సౌదీ అరేబియా విమానం ధ్వంసం

ఎమెన్‌కు ఆయుధాలను, తుపాకీ మందుగుండు కొనివస్తున్న సౌదీ అరేబియా రవాణా విమానాన్ని ఎమెన్ విమానాలు ధ్వంసం చేసినవని మధ్య ప్రాచ్య వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

సౌదీ విమానం తాబరోపు సైనికులకు సహాయం చేసే నిమిత్తం దూరమణజ ఏనందువల్ల ఈ చర్యను తీసికొన్నట్టు సనా రేడియో పేర్కొన్నదని వార్తా సంస్థ పేర్కొంది

సౌదీ అరేబియా, ఇస్రాయెల్‌లలో సామ్రాజ్యవాదం కొనసాగినంతవరకు ఎమెన్‌లో అరబ్ రిపబ్లిక్, ఎమెన్ దళాలు నుండగలవని సనా ప్రకటించింది.

ఎయిడ్ ఇండియా సంస్థ పారిస్ సమావేశం

సన్నాహాలు చురుకుగా సాగుతున్నవట

సభ్యదేశాలు ఆర్థిక సహాయం విషయంలో మరింత ఉదారంగా వ్యవహరించగల సూచన

లండన్, జూన్ 2—

వచ్చే మంగళవారం ప్రారంభం కానున్న ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశానికి ఇక్కడి ప్రపంచ బ్యాంకి కార్యాలయంలో సన్నాహాలు చురుకుగా సాగుతున్నట్టు తెలియవచ్చింది.

ఈ క్లబ్‌లో సభ్యురాండుగా వున్న దేశంలో యాభైకంటే ఎక్కువ దేశాలు, ఇండియాకు ఏ మేరకు సహాయం చేసివుండవలసి వున్నది తీర్చగలవో ఈ సమావేశంలో ప్రకటించవలసి వున్నది.

పారిస్‌లో ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశం జూన్ 4, 5 తేదీలలో జరుగుతున్నది

వాషింగ్టన్‌లోజరిగిన ఎయిడ్ ఇండియా క్లబ్ సమావేశంలో ఇండియా తరపున భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా పాల్గొన్నారు

శ్రీ ఝా వాషింగ్టన్ సమావేశంలో పాల్గొన్న విదేశ బెల్జియం, ఇంగ్లండ్, ఫ్రాన్సు, నెదర్లాండ్స్ వగైరా జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ దేశాలను సందర్శించి ఇటీవలనే ఇండియా తిరిగి వచ్చారు.

పారిస్ సమావేశంలో ఇండియా ప్రతినిధి పాల్గొనడం లేదని తెలియవచ్చింది.

యూనియన్ కామన్ మార్కెట్‌లో ఇండియా రాయబారిగా వున్న శ్రీ కె. బి. లాల్ సమావేశం జరిగే రోజులలో పారిస్‌లో వుండగలరని పారిస్ సమావేశ ఫలితాలను గురించి ఈయన భారత ప్రభుత్వానికి వర్తమానం పంపగలరని

స్కాండినేవియన్ దేశాల తరపున పరిశీలకుని హోదాలో డెన్మార్క్ ప్రతినిధి వాషింగ్టన్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు కాని ఎయిడ్ ఇండియా క్లబ్‌లో స్కాండినేవియన్ దేశాల సభ్యులుగా చేరితే ఇతర బహుళ దేశాల సహాయం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ఇతర క్లబ్బులలో కూడా చేరవలసి వుంటుందని, అదనపు తాము చేయగల సహాయం నేరుగానే ఆయా దేశాలకు అందించడం మంచిదని తాము భావిస్తున్నట్టు

పారిస్ సమావేశంలో ఇండియాకు రక్షణ సహాయం సమస్య చర్చకు రాదని తెలుస్తున్నది

పారిస్ సమావేశం జరిగే తేదీలలో ఇండియాకు సహాయం చేసేందుకు సిద్ధంగా వున్న దేశాలు మరింత ఉదారంగా వ్యవహరించగల సూచన

సింహళానికి రిపబ్లిక్ ప్రభుత్వం: ఫ్రీడం పార్టీ తీర్మానం

సింహళానికి రిపబ్లికన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా ఒక ముసాయిదా బిల్లును పార్లమెంటులో ప్రతిపాదించడానికి సత్వర చర్యలను తీసికొనాలని కోరుతూ శ్రీ లంక ఫ్రీడం పార్టీ ఒక తీర్మానం చేసింది.

నిరుద్యోగులుగా వున్న యువజనులను దేశాభివృద్ధి కార్యక్రమాలలో నియోగించడానికి వీలుగా "జాతీయ అభివృద్ధి దళాన్ని ఏర్పాటు చేయాలని మరొక తీర్మానం చేసింది.

సింహళానికి పరకులను దిగుమతి చేయడంలో విదేశీయుల గుత్తాధిపత్యాన్ని నిర్మూలం చేయాలని కూడా పార్టీ సేర్కొన్నది.

నాలుగు గంటలపాటు జరిగిన పార్టీ సమావేశానంతరం పదివేల మంది హాజరైన ఒక బహిరంగ సభలో ప్రధాని సిరిమావో ప్రసంగించారు.

హోంగార్డుల సెలక్షన్ కమిటీ

హైదరాబాద్, జూన్ 2— హోంగార్డుల సెలక్షన్ కమిటీ జూన్ 9 నుండి 14 తేదీ ఉదయం 10-30 గంటలకు పోలీస్ కమిషనర్ ఆఫీసులో సమావేశమౌతుంది.

హోంగార్డులకు శిక్షణ నివ్వడానికి మరికొందరు అభ్యర్థులను ఎన్నిక చేయడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

విజయవాడ పాల సరఫరా కేంద్రం

మంత్రి శ్రీ బలరామరెడ్డి సందర్శన

విజయవాడ, జూన్ 2—

ఆంధ్రప్రదేశ్ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడు విజయవాడలోని సరఫరా కేంద్రం స్థలాన్ని సందర్శించారు.

ఈ స్థలంలో ప్రస్తుతం 8.4 లక్షల రూపాయల వ్యయంతో ఆఫీసు భవనాలను, పాలను కొనితెచ్చే మోటారు వాహనాలు గరాజ్‌ను నిర్మిస్తున్నారు.

రాష్ట్ర పాడి పశుసంవర్ధక కమిషనర్ శ్రీ పి. ప్రభాకరరావు మంత్రికి ఆ ప్రాంతాన్ని అంతటిని చూపించి పాల సరఫరాన్ని గురించి వివరించారు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు శ్రీ బి. ఎస్. రాజా కూడా మంత్రి వెంట వున్నారు.

మూడున్నరకోట్ల రూపాయల అర్థికారగల విజయవాడ హైదరాబాద్ సమగ్ర పాల సరఫరా పథకం పూర్తి అయినపుడు రోజుకు నాలుగున్నర లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి కాగలవు.

ఈ కేంద్రాన్ని విజయవాడ హైదరాబాద్‌లో రెండు దశలలో నిర్మిస్తారు.

మొదటిదశ పూర్తి అయినప్పుడు విజయవాడ నిత్యం రోజుకు 25000 లీటర్ల పాలును, హైదరాబాద్‌కు 25000 లీటర్ల పాలును విజయవాడ గుంటూరు లక్ష సప్లయ్ చేయగలదు. మిగిలిన 75000 లీటర్ల పాలనుంచి వెన్న, పాల పొడిని తయారు చేస్తారు.

ఈ పథకానికి అయ్యే అర్థంలో కొంత భాగాన్ని ప్రపంచ శిశు సంక్షేమనిధి భరిస్తుంది. మిగిలిన మొత్తాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి.

1969 జూన్ 3 సోమవారం
శ్రీశోభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : పూర్తి
చిత్త : సా॥ 6-08
వర్జ్యం: రా॥ 12 26 నుంచి 2-14 వరకు
* 1969 జూన్ 4 మ: గళవారం *
శ్రీశోభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : ఉ॥ 7-50
స్వాతి : రా॥ 9-05
వర్జ్యం: రా॥ 3 20 నుంచి 5-07 వరకు

పోప్ జాన్ ఆరోగ్య పరిస్థితి

ఇంకా ప్రమాదకరంగానే వున్నట్టు వార్త

వాటికన్‌సిటీ, జూన్ 2—స్థానిక కాలమానం ప్రకారం గడచిన రాత్రి 2-40గంటలకు పోప్ జాన్‌కు స్పృహ వచ్చినట్టు ప్రకటించారు. ఆయనలో తిరిగి కదలిక కనిపించిందట. ఆయన శరీర ఉష్ణోగ్రత 100 4 ఫారన్‌హీట్ డిగ్రీలకు తగ్గిపోయింది.

అయినప్పటికీ పోప్ ఆరోగ్య పరిస్థితి ఇంకా ప్రమాదకరంగానే వున్నదని తెలియవచ్చింది. నాడి మామూలు పరిస్థితిలోనే వున్నదట.

పోప్ జాన్‌కు నిన్న ఉదయం నుంచి మార్ఫియా ఇంజక్షన్లు చేశారు.

ఇండోనీసియా, మలయా దేశాల సంబంధాలు

1959నాటి మైత్రి ఒప్పందంపట్ల విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ టుంకు, సుకర్ణోల ప్రకటన

టోక్యో, జూన్ 2—మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్, ఇండోనీసియా ప్రెసిడెంట్ సుకర్ణోలు, ఉభయదేశాలు 1959 లో కుదుర్చుకొన్న "మైత్రి ఒప్పందం పట్ల తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, తమ మధ్యగల విభేదాలను సౌహార్ద్ర పూర్వక వాతావరణంలో పరిష్కరించుకొనడానికి అంగీకరించారు.

ఉభయ దేశాల నాయకుల సమావేశానంతరం నిన్న విడుదలైన సంయుక్త ప్రకటనలో వారు పై విధంగా తెలియజేశారు.

మనిలాలో జూన్ 7 వ తేదీన ఇండోనీసియా, ఫిలిప్పీన్స్, మలయా విదేశాంగ మంత్రుల సమావేశం జరగడానికైతే మార్గాన్ని సుగమం చేస్తూ, దాని తరువాత ఈ మూడు దేశాల శిఖరాగ్ర సభ ఏర్పాటు కాగలదన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

"ఇండియా, ఆగ్నేయాసియా రాజ్యాలమధ్య మరింతగా అవగాహన అవసరం"

భారతీయ దౌత్య ప్రతినిధుల న్యూఢిల్లీ సమావేశం సూచన

చైనా సామ్రాజ్య విస్తరణ కార్యకలాపాల బట్టబయలుకు తగు చర్యలు తీసికొనాలని సిఫారసు

న్యూఢిల్లీ, జూన్ 2—ఇండియా, ఆగ్నేయాసియా రాజ్యాల మధ్య తరచూ అభిప్రాయాల మార్పిడి జరగడం అవసరమని, ఉభయుల ఆర్థిక తదితర అవసరాలను గురించి సమగ్రమైన పరిశీలన జరుగవలసి వుందని ఢిల్లీలో జరిగిన ఆగ్నేయాసియా ప్రాంతంలోని భారతీయ దౌత్య ప్రతినిధుల సమావేశం అభిప్రాయపడినట్టు నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశంలో ప్రధానివెహ్రూ, ఆర్థిక మంత్రి శ్రీ మూర్తి దేశాయ్, హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌లు కూడా పాల్గొన్నారు. వీరందరూ ఈ సమావేశానికి హాజరవడం ద్వారా ప్రభుత్వం దానికి (సభకు) ఒక ప్రత్యేకమైన విలువను యిచ్చినదని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నవి.

ఇండియా అలీన విధానాన్ని, ప్రపంచ వ్యవహారాల విషయంలో అది అనుసరిస్తున్న వైఖరిని సమావేశంలో పునరుద్ఘాటించినట్టు తెలుస్తున్నది.

దీర్ఘకాలికమైన చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనే నిమిత్తం జాతీయ సమైక్యాన్ని సాధించడానికి పాకిస్తాన్ విద్రోహ కార్యలను ప్రతిఘటించడానికి తీసికొన్న చర్యలను గురించి చైనాతో పాకిస్తాన్ మైత్రి గురించి దౌత్య ప్రతినిధులకు వివరించడానికి అవకాశాన్ని వినియోగించుకొన్నట్టు కూడా తెలియ వచ్చింది.

చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి వీలుగా ఇండియాలో జీవన ప్రమాణాన్ని పెంచవలసిన అవసరం వున్నదని సమావేశం భావించినట్టు తెలుస్తున్నది.

ఆగ్నేయాసియా ప్రాంతంలో అభివృద్ధిని శీఘ్రతరం చేయడానికి ముఖ్యంగా అణుశక్తిని శాంతి ప్రయోజనాలను వినియోగించడానికి సంబంధించిన విషయాలపై సమాచారాన్ని మార్పిడి చేసికొనవలసి వుందని సమావేశం పేర్కొన్నదట

ఇండియా, ఆగ్నేయాసియా రాజ్యాల మధ్య సదవగాహనను పెంపొందించడానికి జర్నలిస్టులను రాజకీయ నాయకులను ఒక దేశమంచి మరొక దేశం పర్యటనకు పంపించడం మంచిదని సమావేశం చూచించింది.

ఇండియా అలీనం విధానంపై దుష్ప్రచారం జరగకుండా చూడడానికి తగు చర్యలను తీసికొనాలని కూడా సమావేశం సలహా యిచ్చింది.

తన ప్రచార, సామ్రాజ్య విస్తరణ లక్ష్యాలను సాధించడానికి ఆగ్నేయాసియా ప్రాంతాలలో చైనా సాగిస్తున్న కార్యకలాపాలను బట్టబయలు చేయడానికి చర్యలను తీసికొనాలని సమావేశం సూచించింది.

ఇండియానుంచి వస్త్రేతర ఎగుమతులు 1961 లో 20.1 మిలియన్లనుంచి 1962 లో 24 02 మిలియన్ల రూపాయలవరకు పెరిగినట్టు కలకత్తా వార్త

జాతీయ రక్షణ నిధికి 54.74 కోట్ల వసూలు

న్యూఢిల్లీ, జూన్ 2— జాతీయ రక్షణ నిధికి నిన్నటి వరకు విరాళాల రూపంలో మొత్తం 54.74 కోట్ల రూపాయల సొమ్ము వసూలైంది.

ఈ మొత్తంకానే బ్రిటన్ నుంచి చేరిన 28 లక్షలు, ఇతర దేశాలనుంచి అందిన 47 లక్షలు చేరివున్నాయి.

ఈ సొమ్ముకాక 21,43,811 గ్రాముల బంగారం కూడా లభించింది.

ప్రపంచంలో రేడియో ధార్మిక ధూళి

అణ్వస్త్ర పరీక్షలవల్ల నిరుడు రెట్టింపుగా పెరిగిందట

వాషింగ్టన్, జూన్ 2 — అమెరికా రష్యాలు గత మేనాదిలో జరిపిన అణ్వస్త్ర పరీక్షలవల్ల ప్రపంచంలో రేడియో ధార్మిక ధూళి రెట్టింపయినదని నిన్న ఇక్కడ ప్రకటించిన ప్రభుత్వ లెక్కలద్వారా తెలియవచ్చింది.

వాతావరణంలో రష్యా 180 మెగాటన్నుల శక్తిగల అణ్వస్త్రాలను ప్రయోగించగా, అమెరికా 97 మెగాటన్నుల శక్తిగల అణ్వస్త్రాలను ప్రయోగించినదట.

స్వయంపాలిత ప్రాంతంగా కీన్యా

తొలి ప్రధానిగా శ్రీ కెన్యాటా పదవీ స్వీకారం

అజ్ఞానం, దారిద్ర్య నిర్మూలన కృషిలో ప్రభుత్వానికి తోడ్పడాలని 'కాను' పక్షం నాయకుని విజ్ఞప్తి

నైరోబి జూన్ 2—వివిధ జాతులకు చెందిన 30 వేల మంది ప్రజల హర్షధ్వానాలు, కొండజాతుల వారి భారీ నినాదాలమధ్య కీన్యా నిన్న స్వయంపాలిత ప్రాంతంగా అవతరించింది.

కీన్యా మొట్టమొదటి ప్రధానిగా శ్రీ జోమో కెన్యాటా పదవీ స్వీకారం చేశారు.

తాను, తన మంత్రులు పదవీ స్వీకారం చేసిన అనంతరం శ్రీ కెన్యాటా తన దేశీయులకు 'మనము కలసిమెలసి పనిచేద్దాము' అనే కొత్త సందేశాన్ని అందజేశారు

ఆ ఉత్సవానికి హాజరైన మంత్రులు, ఉన్నతాధికారులు, దౌత్య ప్రతినిధులు, సాయుధదళాల మధ్య 'కీన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్' నాయకుడు శ్రీ కెన్యాటా పై సందేశాన్ని అందజేశారు.

కీన్యా గవర్నర్ శ్రీ మెక్డోనాల్డ్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, కీన్యా చరిత్రలో ఇది అపూర్వమైన సంఘటన అని, దానికి కొత్త రాజ్యాంగం ఏర్పడిందని అన్నారు.

శ్రీ జోమో కెన్యాటా ఆయన సహచరులు సంపూర్ణ స్వాతంత్ర్యం వైపు కీన్యాను పురోగమింపచేసే లక్ష్యంతో విజయం సాధించాలని తాను కోరుతున్నానని ఆయన చెప్పారు.

శ్రీ కెన్యాటా ప్రసంగం

కీన్యా ప్రధానిగా పదవీ స్వీకారం చేసిన అనంతరం శ్రీ జోమో కెన్యాటా రేడియో ద్వారా ప్రజలకు ఒక సందేశమిస్తూ, కీన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ప్రభుత్వం అని ప్రాయాలతో ఏకీభవించేవారిని, ఏకీభవించని వారిని ఒకే విధంగా చూడడం జరుగుతుందని హామీయిస్తూ. అయితే విద్రోహకార్యలను మాత్రం ప్రభుత్వం తీవ్రంగా ఎదుర్కొనగలదని హెచ్చరించారు.

"మనకు వోట్లు ఇచ్చినవారు, వోట్లు ఇవ్వనివారు అందరిపట్ల మనం సమానంగా ప్రవర్తిస్తాం మీతో ఏకీభవించనివారు, తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి సముచిత మార్గాలను అవలంబించవచ్చు. మీ రాజ్యాంగంలో ప్రతిపక్షాన్ని పూర్తిగా గుర్తించడం జరుగుతుంది. అది దేశపునర్నిర్మాణ కృషిలో నిర్మాణాత్మక పాత్ర వహిస్తుంది" అని శ్రీ కెన్యాటా ఉద్ఘాటించారు.

వ్యయం సహాయం, పొడుగువారి సౌహార్ద్రత, వివిధ మతాలవారి పరస్పర సహకారం ద్వారా దేశాన్ని సమైక్యం చేసే కృషిలో తన ప్రభుత్వంతో సహకరించాలని శ్రీ కెన్యాటా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కీన్యాలో అధిక సంఖ్యాకుల అనారోగ్యం దారిద్ర్యం, అజ్ఞానంతో బాధపడుతున్నారని, మనకు శత్రువులైన వాటితో పోరాటానికి మనం కష్టించి పని చేయాలని ఆయన ఉద్బోధించారు.

అంతకు ముందు పదవీ స్వీకరణోత్సవానికి శ్రీ కెన్యాటా ఆయన మంత్రులు పురవీధులగుండా ఊరేగి వుత్సవానికి వచ్చారు

ఎరుపు, ఆకుపచ్చ పల్లటి రంగులతో కూడిన వస్త్రాలు ధరించి వేలాది పురుషులు స్త్రీలు, బాలలు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

కీన్యాలోని భారతీయ వర్తకులు, ఇండియన్ ఐకాన్‌లోని ముఖ్యమైన పురవీధులలోను రంగురంగుల కాగితాలతో అర్చలు కట్టి అలంకరించారు. "జోమో కెన్యాటాకు ఆయన మంత్రివర్గానికి స్వాగతం" అనే బోర్డులను కూడా వారు ప్రదర్శించారు.

ఇక్కడ 'భోజా' మసీదును వేలాది విద్యుద్దీపాలతో అలంకరించారు. శ్రీ కెన్యాటా పార్టీని అభినందిస్తూ ఇస్మాలి వర్గంవారు పంపిన సందేశాన్ని ఆ మసీదుముందు ప్రదర్శించారు.

ప్రపంచ రాజకీయాలు

రష్యా పట్ల లార్డ్ హోమ్ వైఖరిలో మార్పు

బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్ అట్లాంటాలో జరిగిన నాటోమంత్రిమండలి సమావేశంలో పాల్గొని అస్పష్టమైన కొత్త ఆలోచనతో గతవారమే రాజధానికి తిరిగి వచ్చారు.

సోవియెట్ యూనియన్ అన్నా, ఐక్యరాజ్య సమితి అన్నా నల్ల జాతివారికి స్వాతంత్ర్యమివ్వడ మన్నా గతంలో వైముఖ్యాన్ని ప్రదర్శించే లార్డ్‌హోం మొన్నటి అట్లాంటా సమావేశంలో అకస్మాత్తుగా రష్యా ప్రధాని కృశ్చెవ్‌కు వత్తాసు పాట ప్రారంభించారు.

మరొక ప్రపంచ యుద్ధం ఇప్పుడు కేవలం మాత్రం వాంఛనీయం కాదని సగానికి సగంపైగా కమ్యూనిస్టు రాజ్యాలను ఒప్పించగల అవకాశాన్ని అయిన మిస్టర్ కృశ్చెవ్‌కు కల్పించారు. సోవియెట్ యూనియన్‌తో ఒక అవగాహనకు రావడానికి నాటో కూటమి తన శాయశక్తులా కృషి చేయాలన్న నిర్ణయానికి కూడా ఆయన వచ్చారు.

అమెరికన్ల ఆలోచన రీతిలో మార్పు రావడమే లార్డ్ హోమ్ వైఖరిలో మార్పుకు కారణమైనది. ఇలా మార్పులు రావడం హర్షదాయకమే. ఎందువల్లనంటే ప్రపంచ రాజ్యాల మధ్య ఆచే కాపేషాలు తగ్గి సత్సంబంధాలు నెలకొనడానికి ఇది ప్రధాన చర్య కాగలదు.

అయితే ఇది సమష్టి అణ్వస్త్ర దళాన్ని స్థాపించాలన్న పంకిల్పాన్ని పరిత్యజించగలిగినంత జటిలమైన మార్పు కానేదు

ఈ సమష్టి అణ్వస్త్ర దళం ప్రతిపాదన, అమెరికన్లు సూచించిన "మల్టీ లేటరల్" పథకంకంటే బ్రిటిష్‌వారు సూచించిన "మల్టీ నేషనల్" పథకానికి అతి సన్నిహితంగా వుంది.

ఇలాంటి సమష్టి అణ్వస్త్ర దళాన్ని నిర్మించినట్టయితే సాంకేతికంగా ఒక అణ్వస్త్ర దళాన్ని ఏర్పాటు చేసికొని, దానిని నాటోకి అప్పగించినప్పటికి అధిపత్యాన్ని మాత్రం తాను వహించవచ్చుననే భ్రమమాత్రం బ్రిటన్‌కు ఇంకా తొలగిపోలేదనే చెప్పాలి.

కాని సమష్టి కార్యక్షేత్రంలో తమమాటే చెల్లుబడి కావాలని అమెరికన్లు కోరుకొంటున్నారు.

ఇక పశ్చిమ జర్మనీవారు తమ అంతరాన్ని తాము చేసికొంటున్నారు. తమకు అణ్వస్త్రాలపై తమకే అధికారం వుండడానికి వీలుగా వున్నందువల్ల అమెరికన్ల అభిప్రాయానికి జోక్యం లేకపోయినప్పటికి ప్రధాన ప్రాయాన్నే వారు సమర్థించడానికి పూను కున్నారని అట్లాంటానుంచి వచ్చిన వార్తలు వెల్లడిపరుస్తున్నవి. యూనిట్‌లో తామే బలవర్గాలవారు ప్రతిపక్షంపై హింసాచర్యలకు పాల్పడుతున్నారని వారికి వ్యతిరేకులు ఆరోపిస్తున్నారు. గ్రీస్ ప్రభుత్వం ఈ ప్రమాదంవల్ల సంభవించిన అపవాదునుంచి బయటపడే నిమిత్తం పోలీసు చీఫును పదవి నుంచి తొలగించివేసింది.

అల్బానియా "హత్య"లో ఒకవేళ ప్రభుత్వం కూలిపోయినప్పటికి ప్రతిపక్షం అధికారంలోకి వచ్చినప్పుడు అది అనుసరిస్తున్న అనుచిత వైఖరిని సమర్థించడానికి పూను కున్నారని అట్లాంటానుంచి వచ్చిన వార్తలు వెల్లడిపరుస్తున్నవి. యూనిట్‌లో తామే బలవర్గాలవారు ప్రతిపక్షంపై హింసాచర్యలకు పాల్పడుతున్నారని వారికి వ్యతిరేకులు ఆరోపిస్తున్నారు. గ్రీస్ ప్రభుత్వం ఈ ప్రమాదంవల్ల సంభవించిన అపవాదునుంచి బయటపడే నిమిత్తం పోలీసు చీఫును పదవి నుంచి తొలగించివేసింది.

అల్బానియా "హత్య"లో ఒకవేళ ప్రభుత్వం కూలిపోయినప్పటికి ప్రతిపక్షం అధికారంలోకి వచ్చినప్పుడు అది అనుసరిస్తున్న అనుచిత వైఖరిని సమర్థించడానికి పూను కున్నారని అట్లాంటానుంచి వచ్చిన వార్తలు వెల్లడిపరుస్తున్నవి. యూనిట్‌లో తామే బలవర్గాలవారు ప్రతిపక్షంపై హింసాచర్యలకు పాల్పడుతున్నారని వారికి వ్యతిరేకులు ఆరోపిస్తున్నారు. గ్రీస్‌లోని ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే.

అలైన్ సెంటో బ్రిటన్ పర్యటన జరపవలసివున్న గ్రీక్ రాజదంపతులు తమ ప్రభుత్వ విధానంపట్ల తీవ్రమైన నైరాశ్యాన్ని పొందినట్టు తెలుస్తోంది.

వారు ఇక్కడకు వచ్చినప్పుడు ఇక్కడి ప్రజల నిరసన ప్రదర్శనలను ఎదుర్కొనవలసివస్తే తమ స్వదేశంలోనే పరువును కోల్పోగలమని వారు భావిస్తున్నారు అందువల్లనే బ్రిటన్‌లో ఇంకముందు ప్రజా ప్రదర్శనలు జరగబోవని హామీ యివ్వవలసిందిగా కోరుతూ గ్రీక్ ప్రభుత్వం అట్లాంటాలో వున్న లార్డ్ హోంకు ప్రత్యేకంగా ఒక లేఖను వ్రాసింది.

గ్రీక్ విధానాలను లేబర్‌పార్టీ పార్లమెంటు సభ్యులు కూడా విమర్శించారని తెలుస్తున్నది. అయితే ప్రస్తుతం పార్టీ పథంలో వున్న 1100 మంది గ్రీక్ రాజకీయ ఖైదీలను విడుదల కావాలని బ్రిటిష్ లేబర్ పార్టీ విజ్ఞప్తిగా తెలియజేసింది.

దానితో లార్డ్ హోంకు గ్రీస్‌కు హామీ ఇవ్వాలా లేదా అన్న సంకట్టపస్థ ఏర్పడింది. అందువల్ల రాజ దంపతుల సందర్శనను రద్దు చేయడం అవసరమని గ్రీక్ ప్రభుత్వం భావించే అవకాశం కూడా వుంది ఇలా జరిగినట్టయితే గ్రీస్ ప్రతిష్ఠకి మరొక విజయం లభిస్తుంది. ఎందువల్లనంటే ప్రభుత్వం ఇంకా అస్థిరత్వంతోనే కొట్టుమిట్టాడుతున్న విషయం రాజ దంపతుల పర్యటన రద్దువల్ల స్పష్టమవుతుంది.

ఏది ఎలా వున్నప్పటికి, బ్రిటిష్ ప్రజలు తమ నిరసన ప్రదర్శనల ద్వారా మరొక దేశంలోని ప్రజల ప్రజాస్వామ్యహక్కులపరిరక్షణకు తోడ్పడడానికి కారణభూతులవడం గమనించదగిన విషయం.

మానవులు : మృగాలు

బ్రిటన్‌లో ప్రస్తుతం జాతీయ ప్రదర్శన జరుగుతున్నది. వన్యమృగ సంరక్షణ నిధి కార్యక్రమంలో ఎన్నో వారోత్సవాలు ఒక భాగం వన్యమృగాల ప్రదర్శనలను చూడడానికి బాలబాలికలు అనక్తితో ముందుకు వచ్చి పరిధి తమకుతోచినంత విరాళ మిస్తున్నారు.

ఈ సందర్భంలో విధికి చెందిన ప్రతినిధి ఒకరు ఒక చక్కటి సంఘటనను గురించి తెలియజేశారు.

డెరెక్ సేయర్స్ అనే వ్యక్తి మూడు సంవత్సరాల వయస్సు గల బాలుడు జంతు ప్రదర్శనశాలను సందర్శించడం కోసం కొంత ధనాన్ని పొదుపుచేయడం ప్రారంభించాడు

గత అక్టోబరు కాలంలో వన్యమృగ సంరక్షణ విధివారు చేస్తున్న ప్రయత్నాలు సేయర్స్ చెవిని సోకాయి. దానితో ప్రతి వారం తను దాచుకొనే షిల్లింగును పరిధి వారికి పంపిస్తూ వచ్చాడు

ఈ విధ ముగింపు ఆశ్చర్యకరంగా జరిగింది. సేయర్స్ వారం వారం తమకు పంపిస్తున్నాడని పరిధి వారు పామింగో పార్కు జంతు ప్రదర్శనశాల అధికారులకు తెలియజేశారు.

ఈసర్ పండుగయిన వెంటనే జంతు ప్రదర్శనల వారు ఒక కారులో సేయర్స్‌ను తల్లిని జూకు తీసికొని వెళ్ళారు. అక్కడ డెరెక్ ప్రముఖులకు ఉచ్చే సిత్కారాలను అందుకున్నాడు.

డెరెక్ ఆ రోజంతా జంతువులకు ఆహారాన్ని యివ్వడంలోను గున్న ఏనుగుపై స్వారీ చేయడంలోను గడిపాడు. అతనికి అక్కడల్లికి మధ్యాహ్న భోజనానికి సాయంకాలం టీకి కూడా అధికారులు పిలిచారు.

డెరెక్ పాఠశాల విద్యాభ్యాసం అవగానే తమకు జూలోనే ఉద్యోగాన్ని యివ్వాలని కూడా అధికారులు హామీ యిచ్చారు.

జాక్సన్‌లో జాతి వివక్ష వ్యతిరేక ప్రదర్శన

500 మంది నీగ్రోల అరెస్టు

జాక్సన్ (మిసిసిపి) జూన్ 2—అమెరికాలో జాతి వివక్ష విధానానికి వ్యతిరేకంగా పెద్ద ప్రదర్శనను ఏర్పాటు చేయడానికి మొన్న ఇక్కడ ప్రయత్నించిన సందర్భంలో పోలీసులు 25 నిమిషాల వ్యవధిలో సుమారు 500 మంది నీగ్రోలను అరెస్టు చేయడం ద్వారా ప్రదర్శన విఫలమైంది

నగరంలో నీగ్రోల అధిక సంఖ్యాకులగల ప్రాంతంలోని ఒక చర్చి నుంచి వెడుతలికి వచ్చిన నీగ్రోలు జాతీయ పతాకాలను చేతబూని మాకు స్వాతంత్ర్యం కావాలి అనే నినాదాలతో ఊరేగింపు ప్రారంభించిన సందర్భంలో ఈ అరెస్టులు జరిగినవి.

మిసిసిపి రాష్ట్రం రాజధాని అయిన జాక్సన్‌లో నీగ్రోలు ప్రదర్శనకు పూనుకొనడం ఇదే ప్రథమం.

ఉపాధ్యాయులకు కనీస వేతనం

నిర్ణయించాలని రాష్ట్ర సంఘం అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 2— తృతీయ ప్రణాళికలో విద్యకై కేటాయించిన మొత్తంలో 50 కోట్ల రూపాయలను తిరిగి పునరుద్దరించాలని కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రిణి శ్రీమతి సౌందరం రామచంద్రన్‌ను రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రతినిధి వర్గం వారు ఇక్కడ కలుసుకొని అభ్యర్థించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో నిర్బంధ ప్రాథమిక విద్య పథకాన్ని అమలు పరచడానికి గాను రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమయిన డబ్బును కేటాయించాలని వీరు అభ్యర్థించారు.

ఉపాధ్యాయులకు అఖిల భారత స్థాయిలో కనీస వేతనం నిర్ణయించాలని కూడా వీరు సూచించారు.

ప్రతినిధివర్గంతో శ్రీయుతులు ఎన్. బ్రహ్మణ్యం కె.వి. యోగీంద్రం వాసవరావు అంజయ్య వున్నారు.

సహకారం ద్వారా దేశాన్ని సమైక్యం చేసే కృషిలో తన ప్రభుత్వంతో సహకరించాలని శ్రీ కెన్యాటా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కీన్యాలో అధిక సంఖ్యాకుల అనారోగ్యం దారిద్ర్యం, అజ్ఞానంతో బాధపడుతున్నారని, మనకు శత్రువులైన వాటితో పోరాటానికి మనం కష్టించి పని చేయాలని ఆయన ఉద్బోధించారు.

అంతకు ముందు పదవీ స్వీకరణోత్సవానికి శ్రీ కెన్యాటా ఆయన మంత్రులు పురవీధులగుండా ఊరేగి వుత్సవానికి వచ్చారు

ఎరుపు, ఆకుపచ్చ పల్లటి రంగులతో కూడిన వస్త్రాలు ధరించి వేలాది పురుషులు స్త్రీలు, బాలలు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

కీన్యాలోని భారతీయ వర్తకులు, ఇండియన్ ఐకాన్‌లోని ముఖ్యమైన పురవీధులలోను రంగురంగుల కాగితాలతో అర్చలు కట్టి అలంకరించారు. "జోమో కెన్యాటాకు ఆయన మంత్రివర్గానికి స్వాగతం" అనే బోర్డులను కూడా వారు ప్రదర్శించారు.

ఇక్కడ 'భోజా' మసీదును వేలాది విద్యుద్దీపాలతో అలంకరించారు. శ్రీ కెన్యాటా పార్టీని అభినందిస్తూ ఇస్మాలి వర్గంవారు పంపిన సందేశాన్ని ఆ మసీదుముందు ప్రదర్శించారు.

మార్మగోవా రేవు కార్మిక నాయకుల అరెస్టు

రక్షణ నిబంధనల క్రింద ప్రభుత్వం చర్య

పణజి, జూన్ 2—మార్మగోవా రేవు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జెరాల్డ్ పెరైరాను, కార్యదర్శి శ్రీ గజానన్ పాటిల్‌ను మరియిద్దరు వ్యక్తులను ఇండియా రక్షణ నిబంధనల క్రింద పోలీసులు నేటి ఉదయం వాస్కోడగామాలో అరెస్టు చేశారు.

మార్మగోవా రేవు కార్మికుల సంఘం వారోజుల కితం ప్రారంభించిన సమ్మె ఇండియా రక్షణ చట్టంలోని 126 నిబంధన క్రింద న్యాయ సమ్మెగా కాదని భారత ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

సమ్మెలో పాల్గొంటున్న కార్మికులు ఒక్కొక్కరే తిరిగి పనిలోకి వస్తున్నారని ఒక విదేశవార్తలో కథనాయి లేదు గోవాలో జరుగుతున్నదని రేవు అధికారులద్వారా తెలియవచ్చింది. ఈ సమ్మె ఒకటి రెండు రోజులలో బయట్టే చెడుతుందని

మార్మగోవా రేవుకు కొత్త అధికారి

మార్మగోవా రేవు నిర్వహణాధికారిగా నెలలు పాటు అమలులో వుంటుంది. శ్రీ ఎల్. ఎం. నడకర్ణిని నియమించారు. ఇప్పటి వరకు ఆ పదవిలో వున్న శ్రీ టి. ఎస్ వరదరాజన్ భారతీయ నౌకా వాణిజ్యసంస్థ డైరెక్టర్ల బోర్డులో ప్రభుత్వం డైరెక్టరుగా నియమితులయ్యారు.

శ్రీ నడకర్ణి ఇది వరకు హోంశాఖ సంయుక్త కార్యదర్శిగా పని చేశారు.

టెక్స్‌టైల్ పరిశ్రమ

హైదరాబాద్, జూన్ 2— పారిశ్రామిక వివాదాల చట్టం పరిధిలో రాష్ట్రంలో టెక్స్‌టైల్ పరిశ్రమను ప్రజోపయోగ పరిశ్రమగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినది. ఈ ఉత్తర్వు ఈనెల 13 వ తేదీ నుంచి అమలు పరుస్తారు.

దినవాక్యం

చేనేత వస్త్రాలపై రిబేటు పద్ధతి

చేనేత సహకార సంఘాలు అమ్మకము చేయు బట్టలపై రూపాయకు 3 నయాపైసలు చొప్పున రెండురూపాయలకు తగ్గని రు 50లకు పైబడని అమ్మకంపై రిబేటు ఇవ్వబడుతున్నది. చేనేత పరిశ్రమాభివృద్ధికి ఇది పూర్తిగా తోడ్పడకపోయినప్పటికి కొనుగోలుదార్లకు కొంత ప్రోత్సాహం కల్పించి మాంద్యం రోజులలో సరుకు విడుదలకు కొంత దోహద మిస్తున్నది, అయితే, 26-4-63 తేదీగల చేనేత మగ్గాల డైరెక్టరు సర్క్యులర్ ప్రకారం గజం రు 2-50 లకు మించకుండా క్లాత్ అరీతుంచు కలిగిన వస్త్రాలకు రిబేటు అంగీకరించబడదని తెలియజేసియున్నారు.

చేనేత మగ్గాల డైరెక్టరు సర్క్యులర్ రిబేటు సామాన్య ప్రజల కొనుగోలుకు సహాయం చేయుటకై వుద్దేశింపబడినదే కాని, విలువగల వస్త్రాలు కొనుగోలు చేసుకగలిగిన వారికి కాదని భావించవచ్చు. కాని, ఈ సందర్భములో ప్రభుత్వం ఒక విషయ గమనించాలి. ఇటీవల మాటు, రంగుల ధరలు సగానికి సగం పెరిగినవన్న విషయం గమనించాలి. ఇందువల్ల సహజంగా చేనేత వస్త్రాల ధరలు పెరగకతప్పదు.

యిటీవల చేనేత వస్త్రాలలో ఒక మంచి మార్పువచ్చింది. మామూలుగా తయారు చేసే వస్త్రాలు కాక ఎక్కువ నూలు, ఎక్కువ రంగులు వుపయోగించి పట్టుబడి చీరలు తయారుచేయబడుతున్నవి. సామాన్య ప్రజలలో పెరిగిన నూతన అభిరుచులకు అనుగుణంగా ఈ పట్టుబడి చీరెలకు కృత్రిమ శిక్కెతో పేటు అంచులు బోనుకమ్మలు వేయవలసి వస్తున్నది నూలు, రంగుల ధరలు పెరగడం మామూలు నూలు కంటే ఎక్కువనూలు వుపయోగించడం, వక్కాణావుండే నిండు రంగులు అద్దకం చేయడం, ఈ అన్ని కారణాలవల్ల సాధారణంగా ఒక చీరెకావలసిన నూలు, రంగు కృత్రిమ శిక్కె ధరలు మొత్తం గిట్టుబాటు సుమారు రు 17 లేక రు 18 వరకు అవుతున్నది.

ఆపైన పట్టులోరు నరిచేత, నేతనేయు వారి మజూరీలతో కలిసి చీరె ఖరీదు రు 22-50 లకు పైగా అవుతున్నది ఇందుపై కొద్దిపాటి లాభం వేసుకొన్నా చీరె ఖరీదు హోల్‌సేల్ డైరెక్టర్ తెలియజేసిన రేటుకు ఏకొద్దిగా నైనా పెరుగకతప్పదు. ఈ పట్టుబడి చీరెలు ప్రత్యేకించి వాడకం చేయువారు పేద ప్రజలేకాని ధనవంతులు కారు. వ్యవసాయపు పనులు చేసే రైతుకూలీలు మాత్రమేకాక ఫ్యాక్టరీలలో పని చేసే కూలీ స్త్రీలు కూడా యీ పట్టుబడి చీరెలనే ధరిస్తున్నారు. వీరి ధర కొంచెం ఎక్కువగా కన్పిస్తున్నప్పటికి మామూలు కంటె రెట్టింపు కాలం మన్నికగా వుండడంచేత మామూలు అగడంచేత నజూకుగా వుండటంచేత, ఈ పట్టుబడి చీరెలనే ధరిస్తున్నారు.

పై విషయములనుబట్టి ఆలోచిస్తే గజం 13 రు 2-50 లకు పైబడిన వాటికి రిబేటు ఇవ్వకపోవడమంటే సన్నపైన వారికి కాక సామాన్యులైన వారికి కలిగే సహాయాన్ని అవుచేసినట్టవుతుంది ఇందు వల్ల నాణ్యమైన పట్టుబడి చీరెల వర్గాలు తయారుచేసే చేనేత సహకార సంఘాల అమ్మకానికి కొంత దెబ్బతగులుతుంది

కల్కి బోర్డర్లు అన్నప్పుడు అసలు కల్కి గాని కృత్రిమ శిక్కెకాదని అర్థం చేసుకోవలసి వస్తున్నది ఆలాగే జరీ అంటే వెండిజరీగాని, కృత్రిమజరీ కాదుకూడా అర్థం చేసుకోవలసివస్తున్నది. ఈ విషయాలు వృత్తపరులకు యున్నవి.

పైవిషయాల నన్నిటిని ఆలోచించి చేనేత మగ్గాల డైరెక్టర్ వుత్తర్వులో సూచించిన గజం 13 రు 2-50 విలువగల వస్త్రాలపై రిబేటు ఇవ్వబడదన్న విషయాన్ని సవరించి చేనేత వస్త్రాలు కొనుగోలు చేసే సామాన్య ప్రజల ప్రయోజనానికి కాని, చేనేత సహకార సంఘాలకు కాని వస్త్రం వాటిల్లకుండా చేయాలని కోరుతున్నాను.

ఎమ్, వెంకటేశ్వర్లు
ప్రెసిడెంటు
చీరాల పీరాల కోఆపరేటివ్ ప్రొడక్షన్ రీసేల్ సొసైటి లిమిటెడ్.

• • •

టెక్నికల్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

ప్రస్తుత అత్యయిక పరిస్థితిలో మూడవ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించడానికై ఎప్పుడు తంపున్న ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ సంస్థ లో అవసరంగా 11 600 మంది విద్యార్థులకు స్థానం కల్పించడానికై వాటిని విస్తరించాలని ప్రభుత్వంవారు తలపెట్టారు ఈ నిర్ణయం చాల హర్షదాయకం.

ఈ నాటి టెక్నికల్ విద్యార్థులకు సాంఘిక సాంస్కృతిక విజ్ఞానం లేదనే చెప్పాలి. కడచినకాలంలో ఈ సాంకేతిక విజ్ఞానం అర్థికరంగంలో పొదుపుపద్ధతులేని అధిక లాభ ప్రయోజనాలకు మాత్రమే మానవుని ప్రేరేపించింది.

పోస్టుగ్రాడ్యుయేట్ స్థాయి నిర్మాణంలో సూత్రధారులు వున్న కుర్రవాళ్లలో దాదాప

ఆంధ్రజ్యోతి పాడిపంటలు



కోళ్లకు వచ్చే తెగుళ్లు: చికిత్సలు

ఏదైనా తెగులు వచ్చినప్పుడు, మందు లిచ్చి ఒకటి రెండూ కోళ్ళను రక్షించే దానికంటే, అసలు తెగుళ్ళు రాకుండా చేయుట ఉత్తమమయింది. అందు కనుల కోళ్ళ వన్నింటిని సదా ఆరోగ్యంగా ఉంచే టట్టు పెంచుట చాల ముఖ్యమైనది.

కోళ్ళ లోనికి తెగుళ్ళు రాకుండా చేయాలంటే ఈ క్రింది నూతనపలు విధిగా పాటించాలి :

కొత్తగా కొన్న కోళ్ళను, అలాగే ప్రదర్శనానికి తీసికొనివెళ్ళి తెచ్చే కోళ్ళను, రెండు వారాలవరకూ వేరుగా ఉంచాలి.

మాంసంకొరకు తప్పిన కోళ్ళ యీకలను, అలాగే వాటి పొట్టప్రేగులు వగైరాలను తగలబెట్టాలి లేక పాతిపెట్టాలి.

వయస్సు మళ్ళిన కోళ్ళను దూరంగా, పరిశుభ్రంగానున్న చోటునందు మాత్రమే నీళ్లలను పెంచాలి.

కోళ్ళను పెంచే శాలలోపలగాని, గూళ్ళ దగ్గరకగాని యితరుల కోళ్ళను రానీయరాదు. అలాగే వ్యక్తులను కూడా రానీయరాదు.

కోళ్ళ గూళ్ళను, తిండి, నీరుపెట్టే పాత్రలను ప్రతిరోజూ శుభ్రంచేయాలి. వాటిని వేడినీరితోగాని, క్రిమిసంహారక మందు కలిపిన నీటితోగాని శుభ్రంగా కడగాలి.

కోళ్ళ తిరుగాడే చోటుల దును, కోళ్ళ గూళ్ళలోను తేమగా నుండరాదు. తేమను పీల్చుకొనే పదార్థాన్ని వరచాలి. కోళ్ళకు సరియైన తిండిని, అవసరమైనంతమేర వేళకు పెట్టాలి.

కోళ్ళకు పేలు వరము శత్రువులు అందు కని కోళ్ళకు పేలు పట్టకుండా చూడాలి. పేలుపట్టిన కోళ్ళమీద వెంటనే తగు మందులను నీవికారి చేయాలి.

రానికెట్, వళూది తెగుళ్ళు రాకుండా కోళ్ళ కన్నింటికి టీకాలు వేయించాలి.

తెగులు వచ్చిన తర్వాత

కోళ్ళ గుంపులో ఏ తెగులయినా ప్రవేశించినట్లు అనుమానం కలగగానే, ఈ క్రింది మాచించిన కర్యలను తక్షణం తీసికోవాలి

తెగులు వాతబడ్డ కోళ్ళనుంచి ఆరోగ్యంగా నున్న కోళ్ళను వేరుచేసి వాటిని జాగ్రత్తగా కాపాడాలి.

తెగులు తగిలిన కోళ్ళను ఎట్టి పంకోచం లేకుండా తగలబెట్టాలి లేక పాతిపెట్టాలి.

సరియైన చికిత్సా పద్ధతులు తెలిస్తే తప్ప తెగులు తగిలిన కోళ్ళకు, చికిత్సచేయుటకు పూనుకోరాదు వాటిని రక్షించడానికి చేసే ప్రయత్నం, వెచ్చించే డబ్బు వృథాయేనని చెప్పవలసి వుంటుంది.

కోళ్ళు తిరిగే ప్రదేశాలను; గూళ్ళను; తిండి, నీరుపెట్టే పాత్రలనూ, తదితర వస్తువులనూ మూడు శాతం ఫినాయిలుతో గాని, డెట్టాల్‌తోగాని శుభ్రంగా కడగాలి.

కోళ్ళకు పెట్టే నీటిలో కొద్ది ఊదారంగు వచ్చేంతమేర, పొటాషియం పర్మాంగనేటును కలపాలి.

దగ్గరలోనున్న పశువుల డాక్టరుకు గాని బ్లాకుడెవలెప్ మెంటు ఆఫీసరుకుగాని వెంటనే తెగులు విషయమై తెలియజేసి, పశువుల డాక్టర్ వచ్చేవరకు కోళ్ళను గూళ్ళలోనే వుంచాలి.

కొక్కిరితెగులు

"వైరస్" మూలంగా యీ తెగులు వస్తుంది.

సంవత్సరం పొడవునా, అన్ని ప్రదేశాలలోనూ కోళ్ళకి తెగులు పట్టి అమిత నష్టం కలుగజేస్తోంది. ఏ రకపు కోళ్ళయినా ఏ వయస్సులో నున్నప్పటికీ అవి, మగ అనే భేదం లేకుండా యీ తెగులు వాతపడుతున్నాయి. ఈ తెగులాశించిన కోళ్ళన్నీ చనిపోతాయి.

కోళ్ళ గూళ్ళు అపరిశుభ్రంగా నున్న కొన్ని వారాల వరకు యీ తెగులు కోళ్ళకు ఇంకు కవచరమైన "వాక్సిను" మందు వ్యాపిస్తూనే వుంటుంది. మామూలు గదిలోపల పొడిని, గ్లిసరను ద్రావణం మీ ప్రాంతీయ గ్రామంలో "వైరస్" 235 రోజుల వరకు పశువుల ఆస్పత్రులకు సరఫరా చేయబడు జీవించి వుంటుంది. పెన్సిలిన్‌లాంటి యాంటిబయాటిక్ మందులతో యీ "వైరస్" ను తగ్గించుకోవచ్చు

ఈ తెగులు నిర్మూలించిన పక్షంలో, బాధ పడుతున్న కోళ్ళన్నిటిని వేరు జేసి వాటిని తగలబెట్టిన మిగతా కోళ్ళను రక్షించుటకు వీలుపడుతుంది.

పక్షవాతం

మన దేశంలో కోళ్ళకవచ్చు సాధారణ జబ్బులలో ఇదొకటి.

లక్షణాలు : కోళ్ళు కుంటుతాయి

ఈ రోగం ముదిరిన దశలో కోళ్ళు తిండి తినడానికి, నీరు త్రాగడానికి కూడా కదలలేవు. మొదట్లో వాటి ముఖం చూస్తే ఆరోగ్యంగా వున్నట్లే కనిపిస్తాయి. కాని తొందరలోనే వాటి శరీర పటుత్వం కోల్పోతాయి కొద్దిరోజులలో చనిపోతాయి

ఒక కన్నుగానీ, రెండు కన్నుగానీ పూర్తిగా గ్రుడ్డివైపోతాయి. లేని గ్రుడ్డు దాలవాటిలో ఎర్రపు వనుపు కలిసిన వర్ణంలో కనిపిస్తుంది. ఆ తర్వాత అది పూర్తి తెలుపుగా మార్పుపొంది మెరుస్తుంది.

(పక్షవాతం వచ్చి కుడికాలు పడిపోయిన కోడి)

కొన్ని కోళ్ళకు వరాలు వచ్చివేయవు కాలేయం, పిత్తకోశం తదితర భాగాలమీద కొయ్యకంకరలు పెరుగుతాయి. ఈ తెగులు తగిలిన కోడికి ముందుగా చూపెట్టే లక్షణ మేమంటే దాని తలమీద మెత్తటి జాలు, మెడక్రింద మెత్తటిభాగం పెద్దవిగా అయి గ్రుడ్లుపెట్టే కోళ్ళు పరిగా గ్రుడ్లు పెట్టవు ఈ జబ్బుతో కోళ్ళు చనిపోతాయి.

నివారణ : పక్షవాతం వచ్చిన కోడికి మందులు, టీకాలు వేసినప్పటికి ప్రయోజనమేమీ లేదు.

ఆరోగ్యంగా తిరగక, పరిస్థితి అనుమానంగా కన్పట్టిన, అట్టి కోళ్ళను గుంపునుంచి వేరుచేయాలి అవసరం ఏమీ లేకుండా త్వరలోనే అట్టి కోళ్ళను వేరుచేసిన వాటి మాంసం తినడానికి కెట్టి అడ్డేమీ లేదు.

ఈ తెగులన్న దొర్లలో మాత్రం ఒక సంవత్సరం దాటిన కోళ్ళను మాత్రమే గ్రుడ్ల కోసం వినియోగించాలి. ఏదో కొద్దిగా జబ్బు వచ్చి, దానివి తట్టుకొని బయటపడిన వాటి నుంచి సంతానోత్పత్తి గాను పుంజులను, పెట్టలను ఎన్నుకోవాలి

ఈ తెగులు లక్షణాలేవీ లేని కోళ్ళనే కొనాలి. బయటనుంచి శుద్ధమైన గ్రుడ్లను కొని పొదగవేసినపుడు ఆ దొడ్లో పెంచే కోళ్ళ గుంపుకు ఈ తెగులు వచ్చే ప్రమాదాన్ని చాలవరకు తగ్గి వసచ్చు.

(సశేషం)

ఈపూరు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

నెల్లూరు, జూన్ 2—నెల్లూరు జిల్లా ఈపూరు పంచాయతీ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి మే 22 వ తేదీన శ్రీ యం. రాజగోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేశారు ఉత్సవ సభకు శ్రీ రామిరెడ్డి (కరద రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను శ్రీ వేమారెడ్డి బహూమతులను పంచిపెట్టారు. శ్రీ యం. యం. దస్తగిరి (బి. డి. ఓ) వతకావిష్కరణ గావించారు. శ్రీ యన్ చెన్నకేశవయ్య పాఠశాల పరిపాలక కమిటీవారు ఉపాధ్యాయులు నాటికలను ప్రదర్శించారు. కుమారి జేబీ నిర్మల వృత్యాన్ని ప్రదర్శించింది శ్రీ డి. మోహన్ రావు వందన సమర్పణ చేశారు.

బీమవరంలో యనమదుర్రు కాల్వపై పుట్ బ్రిడ్జి

భీమవరం, జూన్ 2 — స్థానిక ప్రభుత్వ అనుపత్రి పమీప-లో యనమదుర్రు మురుగు కాల్వపైగల కాలిబాట వంతెనపై రిక్షాలను కూడా పోవిస్తూశానికి అనుమతించే విషయమై స్థానిక ప్రెసిడెంట్లబోర్డు శ్రీ నందూరి గున్నేశ్వరావు అధ్యక్షతన సమావేశమయి ఒక తీర్మానం చేస్తూ. అంతవెనుకనైన రిక్షాలను అనుమతించిన పక్షంలో ట్రాఫిక్‌రద్దీ అధికమవుతుందని. ప్రమాదాలు జరగగల అవకాశాలు హెచ్చుగా వుంటాయని, కావున ఈ యత్నం విరమించాలని సూచించాడు,

ప్యాకేజి పథకంవల్ల పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నూటికి 20 వంతులు పెరిగింది. ఏలూరు సమీపంలోగల ఒక గ్రామంలో మిర్చి పంట అభివృద్ధిని గురించి ఇద్దరు రైతులతో ప్యాకేజి పథకం సలహాదారు ఎర్ల్ బేకన్ చర్చిస్తున్న దృశ్యం

ప్యాకేజి పథకం: పశ్చిమ గోదావరి జిల్లాలో 20 శాతం పంట పెరుగుదల

పశ్చిమ గోదావరి జిల్లాలో రెండేళ్ళనాడు ప్రారంభించిన సాంద్ర వ్యవసాయ పథకం వ్యవసాయోత్పత్తి 20 శాతం పెరిగింది దేశంలో ప్రయోగాత్మకంగా ఈ పథకం అమలు జరిపే ఏడు జిల్లాలలో పశ్చిమ గోదావరి ఒకటి.

ఈ పథకం ఆధునిక సేద్యం పద్ధతులను పశ్చిమ గోదావరిజిల్లా రైతులు ఆచరణలో పెట్టడంవల్ల ఈ కార్యక్రమం విజయవంతమైంది. రైతులకు వరవతి సౌకర్యాలు మెరుగకం విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు, ఎరువులు, తెగుళ్ళ మందులు, ఉత్తమ సేద్యపు పద్ధతులకు సంబంధించిన లగువు బిగువులు వగైరా సమకూర్చడం ద్వారా ఈ విజయం సాధింపడం జరిగింది.

ఆ విధంగా ఇతర వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలకూ దీనికి తేడా వున్నది. ఇతర కార్యక్రమాలలో కూడా అనేక సౌకర్యాలు కలిగిస్తున్నప్పటికీ, సాంద్ర వ్యవసాయ పథకం విలక్షణమైనదనటంలో ఈ కీలకమైన అఖిల భారత పథకం ప్లానింలోనూ, నిర్వహణలోనూ భారత ప్రభుత్వానికి ఒకానొక ధర్మవంతమైన తోడ్పడుతున్నది. అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు ఎస్, ఏ ఐ. డి) కూడా దీనికి సహాయపడుతున్నది.

సాంద్ర వ్యవసాయ పథకానికి రెండు లక్ష్యాలున్నవి. ఒకటి. దేశంలో నిర్దిష్టమైన జిల్లాలలో వ్యవసాయానికి సంబంధించి అన్ని విషయాలలో సమగ్ర సహాయం అందజేయడంద్వారా ఉత్పత్తిని పెంపొందించడం. రెండు వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి గ్రామాలలో పలప్రదమైన పద్ధతులను ప్రయోగంచేసి చూపించడం.

సాంద్ర వ్యవసాయానికి ఎంచుకొన్న ప్రతి జిల్లాలో, ప్రతిగ్రామంలోనూ ఒకే ప్రమాణంగల రెండురకాల వ్యవసాయ క్షేత్రాలను ఎంచుకొంటారు. ఒక పొలంపై ఆధునిక పద్ధతులపై సైరు వేస్తారు. రెండవదానిలో పాతపద్ధతులు గమనించడానికి వీలౌతుంది. ఆధునిక సేద్యపు పద్ధతులు అనుసరించడంలేదు కొన్న కర్షకులకు డెవలప్‌మెంట్ ఉద్యోగులు అన్ని విధాల సహకరిస్తారు. ఇందుకు ప్రారంభంలో వీరు రైతులకు ప్లాన్ తయారుచేసి పెడతారు. ఈ ప్లాను ఆధారంగా రైతు గ్రామ సహకార సంఘాల నుంచి తనకు అవసరమైన వాటి పొందుతాడు పశ్చిమ గోదావరి జిల్లాలో ఇట్టి సహకార సంఘాలు 364 ఉన్నవి ఈ సంఘాలు సకాలంలో తగిన ప్రమాణంలో రైతుల అవసరాల నన్నిటిని తీర్చగలుగుతున్నవి.

స్వల్ప వడ్డీ వరవతి సౌకర్యం ద్వారా రైతులకు గ్రామ వడ్డీ వ్యాపారస్థులమీద ఆధారపడడం తప్పిపోయింది. మేలు రకం విత్తనాల సరవరావల్ల పైర్లు బాగా ఆవుతున్నవి. ఏరకం భూమికి ఏరకం ఎరువు వేయాలో ప్రయోగంచేసి చూపించడంద్వారా ఎరువుల వాడే పద్ధతికూడా రైతులు నేర్చుకొన్నారు తెగుళ్ళ మందులు తల్లి పైర్లను రక్షించుకొని తద్వారా ఈ విధమైన ఉత్పత్తి అవరోధాలను తొలగించుకో గలిగారు సహకార సంఘాల ద్వారా నిర్వహించబడుతున్న గిడ్డంగులు రైతులకు మరింత ప్రయోజనకారిగా ఉన్నవి. ఈ గిడ్డంగులలో వంటను సురక్షితంగా దాచుకోవచ్చును. సాంద్ర వ్యవసాయ పథకం నిమిత్తం పశ్చిమ గోదావరిజిల్లా 25 బ్లాకులుగా విభజించబడింది. ప్రతిజిల్లా బ్లాకులోనూ విస్తరణ ఉద్యోగులు ఆధునిక సేద్యపు పద్ధతులను గురించిన తాజా సమాచారాన్ని రైతులకు అందజేస్తుంటారు. ప్రయోగాల ఉత్పత్తులద్వారా కర్షకులను కొత్త సేద్యపు విధానాలు అవలంబించేటట్లు చేస్తారు.

ఎర్ల్ ఐ. బేకన్ పశ్చిమ గోదావరి జిల్లాలో వ్యవసాయ విస్తరణ సలహాదారుగా పనిచేస్తున్నారు. గోష్ఠులు, శిక్షణ శిబిరాలు నిర్వహించడం ద్వారానూ, విస్తరణ కార్యకర్తలు ఉపయోగార్థం గైడ్ లైన్స్‌తయారుచేయడం ద్వారానూ, గ్రామాలలో వ్యవసాయ ప్రయోగాలు చేయడం, రైతులతో వారి సమస్యలను చర్చించడం ద్వారానూ ఈ అమెరికన్ నిపుణుడు ఈ కార్యక్రమ విజయానికి యెంతో కృషిచేశారు. వ్యవసాయాభివృద్ధి పద్ధతులను గ్రామీణులు తెలుసుకొనేటట్లు చేయడానికి యీయన గోదవరిక్రిష్ణా మేళాలు చేయడంలో శ్రద్ధ చూపారు. "ఆధునిక వ్యవసాయ పద్ధతులు" అనే ఒక పుస్తకాన్ని కూడా తయారు చేయించారు ఈ పుస్తకం ఇతర జిల్లాలలోకూడా బహుళ ప్రచారమైంది. యు ఎస్. ఏ. ఐ. డి కార్యక్రమం క్రింద శ్రీ బేకన్ పశ్చిమ గోదావరి జిల్లాలో పనిచేస్తున్నారు.

[8వ కాలం తరువాయి]

నా ఎద్దును అవసరమైతే కాపాడుతారని నమ్ముతున్నాను.

సమాధానం : దీనికి శిరోపాత్ర మంటాడు. మూర్ఛలిగుంటలో అగ్నివైద్యం చేసి రోజు వుదయాన ఆవు పాలుగాని, మేకపాలుగాని శేరు, పన తులం, కొంత తులం కలిపి త్రాగించాలి. సాయంకాలమున జొన్న అన్నము వండి నువ్వుల నూనె కలిపి అది తినగలిగినంత షెట్టాలి. ఇది దీర్ఘ వ్యాధి. నయమగుటకు నెలరోజులు పడుతుంది. జనవకట్ట మొదలగు వాతం చేయు పదార్థములను పెట్టరాదు. వచ్చిగడ్డి తినిపించండి.

ఏలూరి చినరామలింగయ్య, రామిరెడ్డిపల్లి.

ప్రశ్న : నా కోడిదూడ అపానవాయువులు వదులుతూ పేడ గట్టిగా వేస్తున్నది. "ఆంధ్రజ్యోతి" ద్వారా మీ అమూల్యమైన సలహా చెప్పండి.

సమాధానం ; రోజు వుదయాన చింత పండు పులుసు సోరెడు. ఇంగువ అరతులం, నిమ్మకాయరసం సిద్ధ. కలిపి త్రాగించండి. ఇలా వుదయాన పదిరోజులు చేయండి.

కె. రామయ్య, తందలూరు.

ప్రశ్న : పశువులకు సంబంధించిన పశువైద్య గ్రంథాలు ఎవరు దొరుకునో ఏవరంగా తెలపండి.

సమాధానం : లోగడ ఈ విషయమై "ఆంధ్రజ్యోతి"లో సమాధానం వ్రాశాను కొత్తగా అడిగి తెలుసుకుంటే బాగుంటుంది అయినా మీకు సమాధానం యిస్తున్నాను.

అనుభవ పశువైద్య చింతామణి. కోళ్ళ పరిశ్రమ. పశువైద్యం గైడ్. వృషభపరీక్ష బోధిని. పశువిజ్ఞాన శాస్త్రం. ప్రాచీన పశు సంజీవి. గోసేవ మాసపత్రిక మొదలైనవి ఇవి "సహదేవ పశు వైద్య ఫార్మసీ, తెనాలి".అను అడ్రస్సునకు రాసి తెప్పించుకోవచ్చు.

పి. దుర్గారావు, చీరాల.

ప్రశ్న : మా దున్నపోతుకు లేనవ శక్తి బాగా వచ్చుటకు మంచి మందు తెల్పండి.

సమాధానం : జటామాంసి తులం, కటుకరోహిణి తులం, కొంతి తులం, పాలు రెండు శేర్లు. తెలకపిండి అరవీశె, వుప్పు రెండు తులాలు చేయించిన మొత్తమిండి రెండు దొడుకుతుంది.

"కళాకారులకు సహృదయత అవసరం"

బాపట్ల సన్మాన సభలో సినీ నటులు శ్రీ సి. హెచ్. నారాయణరావు వివరణ

బాపట్ల, జూన్ 2—ప్రముఖ సినీ నటులు శ్రీ సి.హెచ్. నారాయణరావు ఇక్కడకు వచ్చిన సందర్భంలో శ్రీ వెంకట్రామ నాట్యకళా సమితివారు సమితి కార్యాలయానికి ఆనుకొని వున్న సభ ఏర్పాటు చేశారు. ఈ సన్మాన సభకు శ్రీ సింగరాజు నాగభూషణం అధ్యక్షత వహించారు.

శ్రీ చిల్లర లక్ష్మీనారాయణశర్మ స్వాగతం చెప్పారు. సమితి అధ్యక్షులు శ్రీప్రత్యా వెంకట చలపతిరావు నాట్య కళా సమితి సభ్యులను పరిచయం చేశారు. శ్రీయుతులు పల్లముడి సీతారామారావు, వి. యల్. సుందరరావు, చెర్వు శివరామశాస్త్రి, మంచిరాజు బాలగంగాధర శర్మ, పి. యల్ నారాయణ నారాయణరావుగారి నటన కౌశలాన్ని కొనియాడారు.

శ్రీ రవీంద్ర భారతి ఆర్టు థియేటరు, ఇండియన్ నేషనల్ థియేటరు, ఫైన్‌ఆర్టు థియేటరు శ్రీ నారాయణరావుకు పూలమాలలను సమర్పించారు. తర్వాత ఆతిథి గౌరవార్థం తేనిటి విందు జరిగింది చిరంజీవి గౌరవార్థులు రామమోహన్‌రావు పయొలిన్ కచ్చేరి జరిపారు. కళాకారుడికి కావలసినది సహృదయత అని దానివి పొందగలిగితే కళాప్రౌఢి వెనువెంటనే వస్తుందని శ్రీ నారాయణరావు వివరించారు. శ్రీ కొంపల్లి శేషతల్పశాయి వందనసమర్పణ చేశారు.

తులాలు కలిపి నానవేసి రోజు వుదయాన తినిపించండి. ఇట్లా పక్షం రోజులు చేయండి

ప్రశ్న: మా కుక్క దగ్గుతో బాధపడుతున్నది. దీనికి చికిత్స తెలుపండి.

సమాధానం: పోయిన నెల ఈ విషయం "ఆంధ్రజ్యోతి"లో ప్రకటించాము. పాత పత్రికను తిరుగ వేయండి. సమాధానం

పశువైద్యం

అభినవ సహదేవ స్వర్గీయ యేజెళ్ల శ్రీరాములు చౌదరి

జబ్బు పశువును చాలా జాగ్రత్తగా చూడవలెను అంటే పథ్యము పెట్టుట, ఆ వ్యాధుల నడకలను గుర్తించుట, ఏమే కాలములో మే మే ఆహార మెంతెంత మోతాదు నీయవలయునో గ్రహించి జాగ్రత్తగా మేపవలెను అంటు వ్యాధులు సోకినపుడు ఒక్కొక్క సమయంలో కనిపించే పథ్యము కూడా పెట్టవలెను. అంటే దొమ్మరుగక, జబ్బవాపు మున్నగు వ్యాధులలో 1, 2 దినములు త్రాగటకనీరు కూడాయిచ్చుటకు వీలులేదు. దానికి ఆకలి గలిగినపని మీకు నమ్మకకలిగిన ఎడల తగిన పదార్థము నీయవలయునుగాని బలవంతముగా గొట్టముతో లోపలికి త్రాగింతరాదు వైద్యుడుగాని యజమానిగాని జీర్ణశక్తి గలిగించుటకు తగిన సాధనము చేయుచుండవలెను.

వ్యాధి తీవ్ర గుణము తగ్గి బ్రతుకునని ఆశ కలిగినపుడు ప్రేవులను శుభ్రముచేయు ఆహార పదార్థముల నిచ్చుచు కాపాడవలెను. సామాన్యముగా మన హిందూ దేశములో పచ్చిగడ్డి యొడుగడ్డి, జావ, ఉప్పు తెలికపిండి మున్నగునవి ఎక్కువగా వాడెదరు. జావను గాని, ద్రవ పదార్థములనుగాని అవిశనూనెనుగాని యిచ్చునపుడు గోడ పెత్తగా నున్నపుడు లోపలకు త్రాగించాలి దానికి త్రాగవలయునని కోరిక యున్నదో మురికిలేని ఐక్కెట్టులో పోయుట మంచిది అలా చేసిన ఎడల జబ్బుపశువు ఆహార కోశము బాగుపడుటయేగాక బాగుగా విరోచనమై ప్రేవులను శుభ్రపరచును.

జబ్బు పశువునకు ఆహార మీయవలెనంటే త్వరగా జీర్ణమగునవియు బలముగలదియు, పథ్యముగా నుండునదియు, ఆమశమముమీద జాగ్రత్తగా విచారించి పెట్టవలయును. జొన్నకుకాని. నూకలజావగాని యింకను జీవసంబంధమగు పదార్థములను గాని, రోగము తగ్గిన తర్వాత 15 దినములవరకుగాని ఒకపూట పదార్థము పెట్టుట మంచిది. మరియొకపూట దాని కిష్టమైనచో పథ్యమైన మేతగాని, యెండుగడ్డిగాని పెట్టవచ్చును. వాతముచేయు పెసర, మినుము, తొండంగి మున్నగు పదార్థములను వాడరాదు.

జీర్ణశక్తి కలిగించుటకు ప్రతిపూట పైద్యుడు తయారు చేయు టానిక్కును ద్రవరూపంగా సాయంకాల మిచ్చుట మంచిది మల మూత్రములు రెండును సరిగా జారీ చేయుచున్నదియు, లేనిది యు చూడవలయును. మనము పెట్టు పదార్థములు వేడి చేసినవే లేదని అవసరమున్న ధర్మామీటరుతో కనుగొనవచ్చును. ఎంత మేసినను విస్పారమగు యున్నదానికి కాడిలివర్ అయిలు నాకించుట మంచిది.

నీరు

జబ్బుగల పశువులకు, జబ్బునుంచి లేచిన పశువునకు ముఖ్యముగా నీటి విషయమై చూచుచుండవలయును ఇది పశువైద్య సూత్రములలో ముఖ్యమైనది. ఈ పశువులకు జన్నీళ్ళు త్రాగించరాదు. ఈ నీళ్ళను త్రాగించినచో కార్జమునకు, గుండెకు, ఎర్రకణములకు నష్టముచేయును. కాబట్టి సాధ్యమైనంతవరకు నీళ్ళను కాచి చల్లార్చి 30 డిగ్రీల వేడికంటె యెక్కువ యుండకుండా చూచి త్రాగించవలెను.

యింతే గాకుండ ఉదయముననే నూతి నుంచి కడవలతో నీరు లాగి భూమిమీద అనింతక వెంటనే త్రాగించిన, మంచిదని కొందరి పశువైద్యుల అభిప్రాయము. ఎండు చేతనన భూమిమీద ఆ కడవ ఆనినచో దానిలో వుండు ప్రాణవాయువును భూమి ఆకర్షించునని శాస్త్రజ్ఞుల అభిప్రాయము. ముసికి లేనట్టియు, వాసన లేనట్టి నీటిని వాడవలయును.

ఉప్పు : ఇది ఆకలి పుట్టించుటకు, జీర్ణమగుటకు, యెముకలు గట్టిపడుటకు, టిస్యూలు బిగువుటకు లోజనకు మూడు పావుల ఉప్పును వాడుట మంచిది.

పరిశ్రమ : జబ్బు పశువును విస్తారముగా త్రిప్పుటగాని, పనిగాని చేయించక నెమ్మదినెమ్మదిగా నడపించుచుండవలయును ఒకచోట పడుండనీయరాదు మంచి గాలి వచ్చు ప్రదేశమందు అప్పుడప్పుడు త్రిప్పుచుండవలయును ఇతరుల శరీర భాగములను చేతితో రుద్దుచుండవలెయును.

డాక్టర్ రామకృష్ణ సలహాలు

పాఠకులు పంపిన ప్రశ్నలకు

తెనాలి ఆంధ్ర ఆయుర్వేద పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యేజెళ్ళ రామకృష్ణ ఈ క్రింది సమాధానాలు పంపించారు :

కె. రామారావు, తణుకు.

ప్రశ్న : మాకు ఒక పొట్టేలుకు క్కకలడు. చాలా గాఢంగా పెరుకుంటున్నాము గత ఆరు దినాలనుంచి కడుపునొప్పి అహారం తీసుకొనక బాధపడుతున్నది. వ్యాధి నివారణ, ఈ వ్యాధికి మందు తెలువగోరుతున్నాను.

సమాధానం : ఈ వ్యాధిని జలోదరం అంటారు. జలోదరం అనువది తరుణ కాలమందు సాధ్యం. రోజు ఉదయాన నిమ్మకాయ రసం అరగిద్ద. క్యారట్ రసం పావుగిద్ద కలిపి త్రాగించండి పొట్టకు ఆముదపు ఆకులు వెచ్చచేసి ఆముదంరాసి కట్టండి. దబ్బ పాలు త్రాగించండి. కార్జం వుడికించి రోజూ తినిపించండి.

కె. రోశయ్య, కృష్ణాపురం.

ప్రశ్న : మా పాడిగేదె మట్టు కార్చుతూ పాలు సరిగా యివ్వడంలేదు మట్టును కట్టించి క్షీరోత్పత్తి మార్గం తెలియచేస్తారని నమ్ముతున్నాను.

సమాధానం : రోజూ వుదయాన సోలెడు కరిచేపాకును నూరి పెట్టండి. ఇట్లా మట్టు కట్టేవరకు నూరండి. తరువాత తెలియచేయండి క్షీరోత్పత్తికి మార్గం చెబుతాను.

బి. నాగమల్లేశ్వరరావు, వయిడిమర్రు.

ప్రశ్న : మా ఆవును గురించి వ్రాసినదానికి మీ సలహా ప్రకారం చేయగా తగ్గిపోయినది. మీకు నా ధన్యవాదములు. మా ఎద్దుకు ఇప్పుడు జబ్బుచేసింది. ఎద్దుముక్కులోంచి నీరు ధారాళంగా కారుతూ చాలా కక్కిపోయింది కావున రోగ నిర్ణయంచేసి,

[మిగతా 5 వ కాలంలో]

వర్గీకృత ప్రకటనలు

పెండ్లి నోటీసు

గుంటూరు జిల్లా చీలకలూరిపేట పంచాయతీ ఆఫీసుకు 1963-64 సంవత్సరానికి ఈ దిగువ సామానులు సప్లయి చేయుటకు తేదీ 10-6-63 సాయంత్రం 4 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును. వచ్చిన టెండర్లు అదే దినము సా॥ 4-30 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకోవచ్చును.

		డిపాజిట్టు
1.	స్టేషనరీ సామాన్లు	రు. 50-00
2.	లైటింగు సామాన్లు	రు. 25-00
3.	కన్సర్వెన్సీ ఆర్టికల్స్	రు. 25-00

అప్పికొండ వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి, చీలకలూరిపేట, 29-5-63.

ప్రకటన

శ్రీ వి.యస్. మూర్తి ట్యుటోరియల్ కాలేజి ప్రభాత్ టాకీసు రోడ్డు. విజయం. (C.Rly)

ఈ క్రింది అర్హతలుగల రిటైర్డు లేక అనుభవముగల ఉపాధ్యాయులనుండి వెంటనే దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. B. A, B.Ed., (Histories or Economics main)
2. B. Sc; B. Ed; (Physics or Chemistry main)
3. Hindi & Telugu pundits Graduates may also apply.

దరఖాస్తులందు కనీస వేతనమును ఉదహరించవలయును.

(Sd.) డి. గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్.
27-5-63.

శ్రీలు కావలెను

ఆంధ్ర యువతి సంస్కృత కళాశాల సెకండరీ & ఎలిమెంటరీ స్కూలు, రాజమండ్రి

1 వ్యాకరణ విద్యాప్రవీణ. 3 సాహిత్య విద్యాప్రవీణ పండితులు. 1 పార్టుటైమ్ హియ్యాడు T. T. C. సంగీతపు టీచరు కావలెను.

గవర్నమెంటువారు నిర్ణయించిన జీతము, ఎలవెన్సులు యివ్వబడును. శ్రీల దరఖాస్తులు లేదియల తాత్కాలికముగా అర్హతలనుబట్టి పుస్తకములు విడుదలించబడుచుకు.

దరఖాస్తులు 6-6-1963 వ తేదీలోపల చేరవలెను.

దరఖాస్తు కాపీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఓరియంటల్ స్కూల్స్, ఆంధ్రప్రదేశ్, విజయవాడ-3 కు పంపవలెను.

అప్పన సుబ్రహ్మణేశ్వరరావు, కరస్పాండెంటు.

"అభినవ సహదేవ"
డా॥ యేజెళ్ళ శ్రీరాములుగారి
అనుభవ పశువైద్య చింతామణి
800 పేజీలు : వెల రు 10 రూ.
పశువుల పాలిట కల్పవృక్షము.
పశు వ్యాధులకు అన్నిరకాల మందులు మాదక్క దొరకును.
కోళ్ళ పరిశ్రమ - వెల : రు. 3-00
సహదేవ పశువైద్య ఫార్మసీ,
మారీసుపేట, తెనాలి.

నిర్బంధ పొదుపు పథకాల వివరణలు

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖచే ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 1—

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు నిర్బంధ పొదుపు పథకాల పట్ల కొన్ని పత్రికలలో వచ్చిన అనుమానాలను వివరించే నిమిత్తం ఆర్థిక మంత్రిత్వశాఖ వాటికి వివరణలను ప్రకటించింది.

ఇన్‌కమ్‌టాక్స్ చెల్లించే వారి విషయంలో వారి నిర్బంధ పొదుపు పథకాన్ని ఉద్యోగుల వేతనాల నుంచి ప్రతి నెల ఈ నిర్బంధం పొదుపు సొమ్మును యజమాని వసూలు చేయాలని ప్రభుత్వం ఎందుకు షరతు పెట్టలేదని కొంత మంది కోరుతున్నారు.

ఇన్‌కమ్ టాక్స్ చెల్లిస్తున్నవారి విషయంలో ఈ పొదుపు పథకం నిర్బంధమైనదికాదు. నిర్బంధ పొదుపు ఉద్యమంలో చేరగోరని వారు తాము చెల్లిస్తున్న ఇన్‌కమ్‌టాక్స్ అధికంగా చెల్లించవలసి వుంటుంది.

ఈ పథకం క్రింద డిపాజిట్ చేసే ఇన్‌కమ్‌టాక్స్ చెల్లించే వారు అదనపు సర్‌చార్జీల తగ్గింపును మొత్తం వేతనం ప్రాతిపదికపై నాకు బదులు పోను మిగిలిన ఆదాయం ప్రాతిపదికపై తగ్గిస్తారు.

గుంటూరులో అగ్ని బాధితులకు సహాయం

పురప్రముఖులతో కమిటీ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, జూన్ 1—విన్న ఇక్కడ జరిగిన అగ్నిప్రమాదానికి గురియైన బాధితుల సహాయార్థం ఈ పట్టణంలోని అనేక మంది ప్రముఖులు శ్రీ మంగళదాసు అధ్యక్షతన సమావేశమై అగ్నిబాధితుల సహాయ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో పదివేల రూపాయలు వసూలైనవి. నేటి అందనా ప్రకారం విన్న తిరిగిన అగ్ని ప్రమాదం వల్ల వెయ్యి కుటుంబాల వారు నిర్వాసితులైనారు. అయిదు లక్షల విలువగల ఆస్తి నష్టమైనదని అగ్ని బాధితులను విన్న రాత్రి నేటి ఉదయం గోల్డెన్ టుబాకో కంపెనీ వారు ఇచ్చిన బియ్యంతో భోజన పదుపాయాలు కల్పించారు.

రోటరీ క్లబ్ వారు ఇంటింటికి తిరిగి కుండలు సేకరిస్తున్నారు. ఇవాళ రాత్రి 'లైన్స్ క్లబ్' వారు భోజన ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ గ్రావణ్‌కుమార్ అధ్యక్షతన సహాయ కమిటి ఏర్పడింది.

ఉపాధ్యక్షులు : శ్రీయుతులు మంగళదాసు, పోలీసు సూపరింటెండెంట్ రాధాకృష్ణ నాయర్, ఎన్. వి. ఎల్. నరసింహారావు వంతులు, చేబ్రోలు హనుమయ్య, కనపర్తి నాగయ్య, గాలిబ్‌సాహెబ్.

ప్రధాన కార్యదర్శి : శ్రీ కె. ఎస్. ప్రకాశరావు.

కార్యదర్శులు: శ్రీయుతులు కె మల్లయ్య లింగం వి. ఎస్. వెంకటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు.

సభ్యులు : శ్రీయుతులు షేరీఫ్, చావలి సూర్యనారాయణ, పార్థసారథి, సులేమాన్ ఖాన్, వాసుదేవ టోల్కాలైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కె ముత్తుస్వామి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వి ఉమామహేశ్వరరావు, తెల్లాకుల శాలయ్య, మద్ది సుదర్శనం, టి. వెంకట్రావు.

నేడు వసూలైన చందాల వివరాలు :

గుంటూరు పట్టణ పౌరులు కార్మిక సంఘం వెయ్యిరూపాయలు, ఈస్టు ఇండియా టుబాకో కంపెనీ వెయ్యి రూపాయలు, గోల్డెన్ టుబాకో కంపెనీ 2500, బి. ఇ. టి సి. సిబ్బంది అయిదు వందలు. శ్రీ చేబ్రోలు హనుమయ్య 250, శ్రీ బి. రామారావు 250, యునైటెడ్ టూబాకో 250 ఈస్ట్రన్ టుబాకో కార్పొరేషన్ 116, ఇండియన్ టుబాకో అసోసియేషన్ 117, ఫేమస్ టుబాకో కంపెనీ 116, శ్రీ నాళం నరసింహారావు 116, డిలక్స్ ఏజెన్సీ 116 ఆంధ్ర ట్రేడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 250, శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు 250, గుంటూరు మునిసిపాలిటీ వెయ్యి రూపాయలు. షేరీఫ్ (నాన్ టాకీస్) అయిదు వందలు, సి. ఎస్ వెంకటేశ్వరరావు 116 వయస్టర్ ఆటోమోబయల్ 200. ఐ. ఎల్. టి డి. రెండువేలు గుంటూరు సహకార గృహ నిర్మాణసంస్థ 116.

భద్రాచలంలో 119 డిగ్రీల ఉష్ణోగ్రత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, జూన్ 1-గత మూడు రోజులుగా ఇక్కడ ఎండ పేడిమిక్రమంగా వుంది ఇక్కడ అత్యధిక ఉష్ణోగ్రత 119 డిగ్రీలు ఫారన్‌హైట్ వుంది.

పడదెబ్బ తిన్నవారిని కొంతమందిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చినట్లు వార్తలు భోగట్టా.

గుంటూరులోని వికలాంగుల శరణాలయం

వ్యవస్థాపకురాలి విజ్ఞప్తి

గుంటూరు, జూన్ 1—గుంటూరులో గల వికలాంగుల శరణాలయం పునఃప్రారంభించిన ఒడి సందర్భంలో ఆ సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి ఆవుల జయప్రదాదేవి ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు :

"గత ఏడు సంవత్సరాలనుంచి ప్రజల విరాళాలతోను, ప్రభుత్వం సహకారంతోను ఈ సంస్థ ఆనాథుల వికలాంగుల, అంధ బాలుర విద్య నరిపోషణకై కొనసాగిస్తున్న కృషి సర్వజన విదితమే.

"ఆరు నుంచి 12 సంవత్సరాల వయసు మధ్య గల ఆర్థిక స్వయం పోషకత్వంలేని పిల్లలకు, వెనుకబడిన తరగతుల వారికి ఉచిత లోజన, వసతి సౌకర్యాలు కలిగించి ప్రాథమిక, మాధ్యమిక ఉన్నత స్థాయిలలో విద్య గరపబడు తున్నది. అంధ బాలురకు ప్రత్యేక బ్రెయిల్ పద్ధతిలో విద్యా శిక్షణ ఇవ్వబడుతున్నది. గత సంవత్సరం నుంచి బాలికలకు ప్రత్యేక విభాగం ప్రారంభింపబడింది.

"ఈ సంవత్సరం మరి కొంతమంది వికలాంగులను కొత్తగా ఈ శరణాలయంలోకి చేర్చుకో దలచాము చేరగోరే అభ్యర్థులు జూన్ 10 వ తేదీ లోగా "కార్యదర్శి, వికలాంగుల శరణాలయం, అమరావతి రోడ్, గుంటూరు-2" చిరునామాకు దరఖాస్తులు పంపవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

ముఖ్యమంత్రికి అందిన విరాళం

హైదరాబాద్, జూన్ 1 — జాతీయ రక్షణనిధికి ముఖ్యమంత్రికి గత 29 వ తేదీ నాటికి 1,46 588 రూపాయల 15 నయా పైసలు నగదు విరాళం అందినది. చెక్కులు రూపంలో 28,44.884 రూపాయల 29 నయాపైసలు విరాళం అందినది.

విజయవాడలో అగ్ని ప్రమాదం

—అజిత్ నగర్‌లో 247 పూరిపాకల దగ్ధం

విజయవాడ జూన్ 1—

విజయవాడలోని అజిత్‌నగర్‌లో నేడు దారుణమైన అగ్ని ప్రమాదం సంభవించిన ఫలితంగా 247 ఇళ్ళు కాలిపోయినవి.

ఈ అగ్నిప్రమాదం వార్త అందనవెంటనే అగ్నిమాపకదళం వారు అక్కడకు వెళ్ళారు. ఈ మంటలను ఆర్పడానికి రాత్రి పది గంటల వరకు అగ్నిమాపక దళంవారు యత్నిస్తూనే వున్నారు.

ఈ ప్రమాదం వల్ల దాదాపు 50 వేల రూపాయలు నష్టం వాటిల్లినదని అనుకొంటున్నారు, ప్రాణనష్టం సంభవించినట్లు ఇప్పటి వరకు వార్తలు అందలేదు.

గత మూడు రోజులుగా విజయవాడలో వడగాడ్పుల తీవ్రత హెచ్చింది. ఈ వేసవిలో ఇప్పటికి విజయవాడలో గరిష్ఠ ఉష్ణోగ్రత 117 ఫారన్ హైట్ డిగ్రీలు వుంది విజయవాడ ఒకటవ వార్డులో కూడా స్వల్పమైన ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఒక పాక కాలిపోయింది.

మంటాడలో అగ్ని ప్రమాదం

ఇక్కడకు సుమారు 22 మైళ్ళ దూరంలో వున్న మంటాడలో ఈ వేళ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 80 ఇళ్ళు 36 గడ్డివాములు తగులబడినట్టు వార్తలు తేలాయి. విజయవాడనుంచి అగ్నిమాపక దళంవారు వెళ్ళి మంటలను ఆదుపులోకి తెచ్చారు.

ప్రధాని నెహ్రూతో బ్రిటిష్ హైకమిషనర్ భేటీ

న్యూఢిల్లీ, మే 31— ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ సర్ సోల్ గోర్‌బూత్ నేడు ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి మూడవ పక్షం తోడ్పాటు కూడా తీసుకొనాలన్న ప్రతిపాదనతో ఈ సమావేశానికి ఏదైనా సంబంధం వున్నదో లేదో వెంటనే తెలియలేదు.

ఇది యిలా వుండగా కాశ్మీర్ వివాద పరిష్కారానికి తాను సహాయపడగలనని ఇరాన్‌రాజు పేర్కొన్నట్లు వచ్చిన వార్తను గురించి తమకు తెలియదని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి రేట్ల పెంపుదల

లఘుపరిశ్రమల సంఘం కార్యవర్గం నిరసన

విజయవాడ, జూన్ 1—ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల సంఘం కార్యవర్గ సమావేశం గత 28 వ తేదీన శ్రీ ఎన్. రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.

పౌర డీ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ హోటెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

విద్యుచ్ఛక్తి ధరను పునర్వ్యవస్థీకరిస్తూ విద్యుచ్ఛక్తి లోటు చేసిన ప్రకటన సమావేశంలో ఖండించారు. పునర్వ్యవస్థీకరణ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో చిన్న పరిశ్రమలు విశేషంగా దెబ్బ తింటాయని అభిప్రాయపడ్డారు గత మార్చి ఒకటవ తేదీకి ముందు వున్న ధర కూడా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చాల ఎక్కువని పేర్కొన్నారు ధరల పునర్వ్యవస్థీకరణ పరిశ్రమదారులను చిక్కుల్లో పడేస్తున్నదని వివరించారు. విద్యుచ్ఛక్తి రేటును తగ్గించేవరకు పరిశ్రమదారులు క్లిష్టపరిస్థితి నెదుర్కొనవలసి వుంటుందని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుచ్ఛక్తి వినియోగదారులను మహాసభను జూలై నెలలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

విద్యా సంస్థలలో మత విషయాల బోధన

శ్రీ కె. ఎం. మున్షీ సూచన

గురువయూర్, జూన్ 1— తగు పద్ధతిలో విద్యా సంస్థలలో మత విషయక విద్యా బోధనను ప్రవేశపెట్టాలని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ కె ఎం. మున్షీ సూచించారు.

విద్యా సంస్థల ద్వారా మత విషయిక విద్యాబోధన జరుగవలసినంత తీవ్రంగా జరుగకపోవడం విచారకరమని ఆయన చెప్పారు.

శ్రీ మున్షీ విన్న యిక్కడ అఖిల కేరళ హిందూమత, సాంస్కృతిక మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ, జాతీయ సమైక్యాన్ని పెంపొందించి సంకుచిత, ప్రాంతీయ భేదాలు విస్మరించి జాతీయ దృక్పథాన్ని అలవరచుకొనడం పవిత్ర కర్తవ్యంగా ప్రతి భారతీయుడు భావించాలని ఆయన అన్నారు.

హిందూమత చరిత్రను ఆయన ప్రస్తావిస్తూ, సాంఘిక రాజకీయ అడ్డంకులు ఎన్ని కలిగినప్పటికి హిందూ మతం వేలాది సంవత్సరాలుగా విరాఘాటంగా ప్రచారంలో వుండడం ఆశ్చర్యకరమని ఆయనచెప్పారు

చిటగాంగ్ జిల్లాలో ఇటీవలి తుపానువల్ల 7 వేలమంది పైగా మృతి

—అధికార ప్రకటనలో వెల్లడి

ఢాకా, జూన్ 1—

పైటీవల సంభవించిన తుపాను బీభత్సవల్ల చిటగాంగ్ జిల్లాలో మరణించినవారి సంఖ్య ఏడువేల వరకు వున్నట్టు నేటి అధికార అంచనాలు తెలుపుతున్నవి.

అయితే ఇంకా మృతదేహాలను బయటకు తీసి వెలవి కొనసాగుతున్నందున ఈ సంఖ్య మరింత పెరగవచ్చునని భావిస్తున్నారు.

అధికార అంచనాల ప్రకార చిటగాంగ్ పట్టణాలు, ఇతర సముద్రతీర ప్రాంతంలో పడిహేను వేల మంది వరకు మరణించి వుంటారని తెలుస్తున్నది.

తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించే నిమిత్తం పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రేపు బయలుదేరి యిక్కడికి వస్తున్నారు.

నేడు అధికారిక్యా ప్రకటించబడిన ఏడువేల సంఖ్యలోను కాక్స్ బజార్ సబ్ డివిజన్‌లో మరణించిన మూడువేల మంది కూడా వున్నారు.

చిటగాంగ్‌లోను కాక్స్ బజార్‌లోను తిరిగి మామూలు పరిస్థితి ఏర్పడుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

మార్మగోవా రేవు కార్మికులసమ్మె

న్యాయ విరుద్ధమని కేంద్ర ప్రభుత్వం ప్రకటన

నడిమ్, జూన్ 1—

మార్మగోవారేవు కార్మికుల సమ్మె రక్షణ నిబంధన ననుసరించి న్యాయ విరుద్ధమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు గోవా ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ ఫ్రెన్సాండెజ్ విన్న డెస్ ప్రకటించారు.

ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ దేశ రక్షణకు సంబంధించిన 126 వ నిబంధన ననుసరించి కేంద్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నదని ఈ ఉత్తర్వును ఉల్లంఘించిన వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలు, లేక జరిమాన కాక రెండు కూడా విధింపబడగలదని తెలిపారు.

సమ్మె కొనసాగింపుకు ప్రోత్సహించే వారికి కూడా ఇది వర్తిస్తుందని ఆయన చెప్పారు.

ఈ సమ్మె వల్ల రోజుకు ఆరు లక్షల రూపాయల విదేశీ మారకద్రవ్యం నష్టం వస్తున్నట్టు ఆయన వివరించారు.

ఆస్ట్రేలియన్ సాంకేతిక నిపుణులు

పక్షం రోజులలో ఇండియా సందర్శన

న్యూఢిల్లీ, జూన్ 1— ఇండియా రక్షణోత్పత్తిని గురించి పరిశీలించడానికి పదిహేను రోజులలో ఆస్ట్రేలియానుంచి పలుగురు సీనియర్ నిపుణులు వస్తారని ఆస్ట్రేలియన్ సప్లయిల మంత్రి ఫెయిర్‌హాల్ నేడిక్కడ చెప్పారు.

ఇండియా రక్షణ సామర్థ్యాన్ని పెంచడంలో తోడ్పడడమే ఈ నిపుణుల లక్ష్యమని ఆయన అన్నారు.

ఢిల్లీలో స్వర్ణకారుల ఆందోళన విరమణ

న్యూఢిల్లీ, జూన్ 2— మే నెల 21 వ తేదీ నుంచి ప్రధాని నెహ్రూ భవనం ముందు ప్రదర్శన జరుపుతున్న అయిదు వందల మంది స్వర్ణకారులు తమ ఆందోళనను విరమించాలని నిర్ణయించారు.

అఖిల భారత స్వర్ణ కర్మకార సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు నేడొక ప్రకటన చేస్తూ ప్రధాని కార్యదర్శి చేసిన వివరణలు దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయబడిన ఆదేశాల దృష్ట్యాను ఈ ఆందోళనను విరమించాలని తాము నిర్ణయించామన్నారు ఏర్పడిందని ఆయన అన్నారు.

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ కార్మిక వివాదం

గుంటూరు లేబర్‌కోర్టుకే త్రోసివేత

బందరు, జూన్ 1 — శ్రీ ఎ. శేషగిరి రావు, ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ వారిపై గుంటూరు లేబర్‌కోర్టులో దావాలు చేసినప్పటికీ లేబర్‌కోర్టు ప్రిసైడింగ్ ఆఫీసర్ త్రోసివేస్తూ గత 14 వ తేదీన తీర్పు చెప్పారు.

తనను ఉద్యోగంనుంచి తొలగించిన సమయంలో ఇతరులకు కలుగజేసిన బోనస్, ప్రమోషన్, సెలవుసౌకర్యాలు తనకుకూడా కలుగజేయాలని కోరుతూ గుంటూరు లేబర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

కోర్టు ప్రిసైడింగ్ ఆఫీసర్ శ్రీ డి. గోవిందరాజులు నాయుడు పిటిషన్ త్రోసివేస్తూ గత 13 వ తేదీన తీర్పు చెప్పారు. పిటిషనర్ పేర్కొన్న కారణాలను ఊహాజనితమైనవిగా ప్రిసైడింగ్ ఆఫీసర్ అభిప్రాయ పడ్డారు. కోర్టు అవార్డు ననుసరించి పిటిషనర్‌కు యజమానులు బకాయిలు చెల్లించారని పిటిషనర్‌కు కల్పించవలసిన సౌకర్యాలు ఇంకేమీ లేవని తీర్పు చెప్పారు.

పిటిషనర్ తరపున శ్రీ జి బి వి. సుబ్బరాయశాస్త్రి, కంపెనీ తరపున శ్రీ ఎం. బాపయ్య చౌదరి వాదించారు.

"నాపై ఆరోపణలు యథార్థం కావు"

ఖమ్మంలో పి. సి. సి. రిటర్నింగ్ ఆఫీసర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, జూన్ 1 — తన వర్యవర్తనను గురించి పాలిక ధోరణిని అవలంబిస్తున్నట్టు చేస్తున్న ఆరోపణలు యథార్థం కావని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాసు జాదవ్ మొన్న ఇక్కడ అన్నారు.

ఖమ్మం జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో శ్రీ జాదవ్ వ్యక్తపరిస్తూ తనకు ఏ గ్రూపులోగాని, వ్యక్తులోగాని సంబంధంలేదు. కేయమాత్రమే ననుసరించి ఎన్నికల కార్యక్రమం జరిపించవలసి వుంటుందని, అందరి అభిప్రాయాలను ప్రత్యక్షంగా గైకొనడానికి తాను జిల్లాలో పర్యటిస్తున్నాడని కూడా వివరించారు.

జూన్ 30 వ తేదీన శ్రీ జాదవ్ ఇక్కడకు వస్తారు. ఆయన పెంటప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కోనపుల్లయ్య కూడా వున్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు శీలం సిద్ధారెడ్డి, హీరాలాల్ మోరియా, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు, జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ పెండాల సత్యనారాయణరావు ప్రభృతులు జాదవ్‌కు స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో జరిగిన జిల్లా కాంగ్రెసు కార్యవర్గం సమావేశానికి శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా పరిస్థితులను, అర్హనైపేక్షణ విషయాలను శ్రీ సిద్ధారెడ్డి వివరించారు. శ్రీ కోటపున్నయ్య శ్రీ జాదవ్‌ను పరిచయం చేశారు.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ నియామకం నిమిత్తం శ్రీ వీరవెల్లి నరసింహారావు ముగ్గురి పేర్లను ప్రతిపాదించగా కానసత్యులు శ్రీ దుగ్గినేని వెంకయ్య బలపరచారు. ఆ పేర్లకు సభ్యుల ఎకగ్రీవ ఆమోదాన్ని శ్రీ జాదవ్ నోట్ చేసుకొన్నారు.

ఈ ఏకగ్రీవ సూచనకు శ్రీ జాదవ్ జిల్లా కాంగ్రెసును, కార్యకర్తలను అభినందించారు. శ్రీ మోరియా వందన సమర్పణ చేశారు

అనంతరం జిల్లా కాంగ్రెసు కోశాధికారి శ్రీ ఎం. వి. ఎస్. ఎల్. నరసింహారావు గారి యింటిలో విందు జరిగింది.

"బియ్యం, చక్కెర నిల్వలు తగినంతగా వున్నవి"

ప్రజలు ఎంత మాత్రం ఆందోళన చెంద నవసరంలేదని శ్రీశ్రీమన్నారాయణ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 1—

కేంద్ర ప్రభుత్వం వద్ద బియ్యం, గోధుమ, పంచదార నిల్వలు తగినన్ని కలవని, వీటి ధరలు పెరుగుతాయని రేషనింగ్ పెడతారని భయపడవలసిన అవసరం లేదని, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

జాతీయ రక్షణకు సంబంధించిన మేజర్స్ ఇండియా నుంచి విదేశాలకు చక్కెర ఎగుమతులు పెరిగినవని ఆయన అన్నారు.

ప్రజలు పంచదార వినియోగాన్ని తగ్గించిన పక్షంలో దాన్ని విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా దేశానికి విదేశీ మారకద్రవ్యం లభించగలదని ఆయన అన్నారు

రక్షణ అవసరాలు వున్నప్పటికీ సిమెంట్ పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని ఆయన చెప్పారు. దిగువ తరగతి, మధ్య తరగతి గృహ నిర్మాణావసరాలను తీర్చగలదని ఆయన అన్నారు.

బ్లాక్ మార్కెటీర్లపై, అవకతవకలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనాలని శ్రీ శ్రీమన్నారాయణ్ ఉద్ఘాటించారు. అట్టి వారిని సంఘం బహిష్కరించి, వారిపై ఆంక్షలు విధించాలని ఆయన సూచించారు.

పత్రికా వార్తలపై ఇరాక్ ప్రభుత్వం ప్రత్యేకమైన నెప్పాయిదు పంపించినట్టు కయిరో వార్త.

మిడిల్ ఈస్టరన్ రైల్వే మండలం

సికిందరాబాద్ కేంద్రంగా ఈ సంవత్సరం ఏర్పడగలదని రాష్ట్ర మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 1—

ఈ సంవత్సరం ఆఖరునాటికి మిడిల్ ఈస్టరన్ రైల్వే మండలం ఏర్పాటు కాగలదని, దానికి సికింద్రాబాద్ కేంద్రంగా వుండగలదని రాష్ట్ర కమ్యూనికేషన్‌ల శాఖ మంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడు తెలిపారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ఆయన ప్రసంగిస్తూ కొత్తగా ఏర్పాటయ్యే ఈ రైల్వే మండలంలో సెంట్రల్ రైల్వేకి చెందిన సికింద్రాబాద్, బోలారం రోడ్ డివిజన్‌లు దక్షిణ రైల్వేలోని గుంతకల్లు విజయవాడ డివిజన్‌లు, సాల్టి డివిజన్ చేరగలవన్నారు.

ఇలా కొత్త రైల్వే మండలం ఆవశ్యకతను కేంద్రంగుర్తించినదని అహమ్మద్ అలీఖాన్ అన్నారు.

గోదావరిపై వంతెన

గోదావరినదిపై రాజమండ్రి వద్ద నిర్మించ సంకల్పించిన రైలువంతెనను రోడ్డువంతెనగా నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైల్వే మంత్రిత్వశాఖను కోరినదని ఆయన అన్నారు.

విజయవాడ నుంచి బందరుకు మీటర్‌గేజి రైలు మార్గాన్ని నిర్మించాలన్న తన సూచనను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చేసినట్టు ఆయన వెల్లడించారు.

ఆంధ్రలో రేవుల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో రేవుల అభివృద్ధిని గురించి జూలై నెలలో కేంద్ర నౌకా వాణిజ్య మంత్రి శ్రీ రాజబహదూర్‌కు, రాష్ట్ర కమ్యూనికేషన్‌ల మంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్‌కు మధ్య చర్చలు జరుగవన్నవని తెలుస్తున్నది.

ఈ విషయంపై చర్చలు జరిపే నిమిత్తం ఢిల్లీ రావలసిందిగా శ్రీ రాజబహదూర్ తనను కోరినట్టు అహమ్మద్ అలీఖాన్ చెప్పారు.

విదేశీ మారకద్రవ్య నిబంధనల ఉల్లంఘన

ఏప్రిల్‌లో పెనాల్టీల ద్వారా 62 వేల రూపాయల వసూలు

న్యూఢిల్లీ, జూన్ 1 — గత ఏప్రిల్ నెలలో విదేశీ మారక ద్రవ్యం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 60 కేసులు పెట్టబడినవని మొత్తం 64,270 రూపాయలు పెనాల్టీ విధింపబడినది.

1214 రూపాయల విలువగల విదేశ కరెన్సీ స్వాధీనపరచుకొని కేంద్రప్రభుత్వానికి జమకట్టబడింది.

డాక్టర్ రాధాకృష్ణన్ అమెరికా పయనం

న్యూఢిల్లీ, జూన్ 1—అమెరికా, బ్రిటన్‌లలో మూడు వారాలపాటు అధికార పర్యటన జరపడానికై రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడనుంచి బయలుదేరి వెళ్ళారు.

ఆయన ఇక్కడనుంచి బొంబాయి వరకు తన రాజహంస విమానంలో వెడతారు

కొద్ది సేపు బొంబాయిలో ఆగిన తర్వాత డాక్టర్ రాధాకృష్ణన్ కమర్షల్ విమానంలో బయలుదేరి విలియంబర్గ్ వెడతారు.

జూన్ మూడవ తేదీనుంచి ఆయన అమెరికా పర్యటన ప్రారంభం కాగలదు.

టిక్కెట్ లేని రైలు ప్రయాణీకులు

సంబూరు, ఏలూరు స్టేషన్‌లలో 169 మంది పట్టివేత

విజయవాడ, జూన్ 1—

దక్షిణ రైల్వేలో విజయవాడ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ డి. జగన్నాథం అధ్యక్షతన మే 30 వ తేదీ రాత్రి సంబూరు, మోటూరు, ఏలూరు రైల్వే స్టేషన్‌లలో దాడిచేసి టిక్కెట్ లేకుండా రైళ్ళలో ప్రయాణం చేస్తున్న 162 మంది పట్టుకొన్నారు. వీరి నుంచి 638 రూపాయల 20 నయాపైసలు ఎక్సెస్ వసూలు చేశారు.

ఉత్తరాంధ్ర రచయితల మహాసభలు

సాలూరు, జూన్ 2— జూన్ 8,9 తేదీలలో శ్రీకాకుళం జిల్లా సాలూరులో ఉత్తరాంధ్ర రచయితల మహాసభలు జరపడానికి నిశ్చయించినట్టు సన్నాహక సంఘం వారు తెలియజేస్తున్నారు.

ఉత్తర ప్రత్యుత్తరాలు "ఎం. రామమోహనరావు, సాలూరు, శ్రీకాకుళం జిల్లా"చిరునామాకు వ్రాయవలెనని, ఆహ్వానితులకు ఉచిత భోజన సౌకర్యాలు కల్పించబడినవని కూడా తెలియజేస్తున్నారు.

కరీంనగర్ గృహనిర్మాణ సహకార సంఘం

జిల్లాకలెక్టర్ అధ్యక్షతన పునర్వ్యవస్థీకరణ

హైదరాబాద్, జూన్ 2— కరీంనగర్ నేత్రాయ వర్గాల గృహనిర్మాణ సహకార సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ (కరీంనగర్ జిల్లా) అధ్యక్షులుగా పునర్వ్యవస్థీకరించింది.

డిప్యూటీ కలెక్టర్ (కరీంనగర్) ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. శ్రీయుతులు తిమ్మపతిరావు, ఆనందరావు, ఎ. వి. రమణారావు గారలను అనధికార సభ్యులుగా నియమించారు.

పర్లాకిమిడిలో సినిమాహాలువద్ద తగాదా

50 మందికి తీవ్రమైన గాయాలు, పదిమందికి ప్రమాదస్థితి

పర్లాకిమిడి, జూన్ 2— గత 26 వ తేదీ రాత్రి స్థానిక లక్ష్మీటాకీసువద్ద జరిగిన గలాటాలో స్త్రీలు, పిల్లలు, వృద్ధులు సహితంగా సుమారు 50 మందికి తీవ్రంగా దెబ్బలు తగిలినవి. వారిలో 10 మంది పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

26 వతేదీ రాత్రి మొదటిఆటకు కరెంట్ ఆగిపోయినదట ఈ కారణంగా హాలులో లైట్లు ఆరిపోయాయి. అప్పటి కింకా ప్రదర్శన ప్రారంభం కాలేదు చీకటిలో సుమారు రెండుగంటలున్న సినిమా. కరెంట్‌రాదని నిర్ణయించుకొని ప్రేక్షకులు టిక్కెట్లు వాపసు ఇవ్వవలసినిందిగా కోరారట. పైకం వాపసుచేయడానికి హాలు యజమానులు నిరాకరించారు.

దీంతో గలాటా సంభవించినదట. కొందరు రాళ్ళను విసిరివేసుకొని పారిపోయారట. వారు కర్రలతో ప్రేక్షకులపైబడి స్త్రీలు, శిశువులు, వృద్ధులన్న తారతమ్యం గమనించకుండా బాదారట. ఈ దాడితో ప్రేక్షకు లందరకు దెబ్బలు తగిలాయి. అందులో 50 మందికి తీవ్రంగా తగిలాయి. 10 మందికి మరీ ప్రమాదకరంగా వున్నట్టు తెలియవచ్చింది.

ఆత్మకూరు సమితి స్థాయీ సంఘాల సమావేశం

వయోజన విద్యా కేంద్రాలు నెలకొల్పడానికి నిర్ణయం

ఆత్మకూరు, జూన్ 2—నల్గొండ జిల్లా ఆత్మకూరు పంచాయతీ సమితిలోని వివిధ స్థాయీ సంఘాల సమావేశాలు ఇటీవల జరిగాయి. సమితి ప్రాంతంలో 25 వయోజన విద్యా పాఠశాలలు నెలకొల్పాలని తీర్మానించారు.

గ్రామీణ వలంటీర్ దళాలు, శ్రామిక రక్షణ బ్యాంకులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

గత 18 వ తేదీన సర్వసభ్య మండలి సమావేశం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగింది. 1962-63 సంవత్సర విద్యేతరకాన బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ సమర్పించారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేయడానికి నిర్ణయించారు.

దేవి గూడెం, తిండిదుల్ల, రామవరం లలో శ్రామిక రక్షణ బ్యాంకులవారు బావుల తవ్వకాన్ని చేపట్టారు.

శ్రీమతి పుణ్యాకోటి పుల్లమ్మ కాలధర్మం

రాజమండ్రి, జూన్ 2— శ్రీమతి పుణ్యకోటి పుల్లమ్మ (వయస్సు 90) గత 5 మాసాలుగా అనారోగ్యంగా వుంటూ 25 వ తేదీన కాలధర్మం చెందారు.

వీరు పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. బాలాజీ స్ అమ్మమ్మగారు.

వీరి స్వగ్రామం కాకినాడ. పురపాలక సంఘం సభ్యులు, కమ్యూనిస్టు, కార్మిక, యువజన సంఘం కార్యకర్తలు పెక్కుమంది దహనక్రియలలో పాల్గొన్నారు.

పెత్తందారు

"వాయిదా"

43-

నగరం సమితిలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి పర్యటన

నగరం, జూన్ 2 — ఆంధ్రప్రదేశ్ విద్యుత్శక్తి నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి తూర్పు గోదావరి జిల్లా నగరం పంచాయతీ సమితి ప్రాంతంలో పర్యటించిన సందర్భంలో కేశనపల్లిలో మెయిన్ స్కూల్ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలోనే శ్రీ ఎం. వి. సుబ్బారావు ఎన్. వి. ఎలిమెంటరీ స్కూలు భవనానికి శ్రీ ఆర్. రామలింగరాజు యు ఎల్. పి ఎం. స్కూలు భవనానికి శ్రీ నయనాల నాగేశ్వరరావు మెయిన్ రోడ్డుకు, శ్రీ వల్లా వెంకటరావు, శ్రీ ఎన్. ఆర్. స్కూలు భవనానికి శ్రీ మంగిన సత్యనారాయణ వెస్ట్ పాలెం స్కూలు భవనానికి ప్రారంభోత్సవాలు జరిపారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ వై. బాపిరాజు అతిథు లందరకు స్వాగత వస్త్రాలు అందచేశారు.

ఈ సందర్భంలో శ్రీ రామలింగరాజు అధ్యక్షత క్రింద సభజరిగింది. సభలో గ్రామస్తులు మంత్రికి మెమొరాండం సమర్పించారు అందులో తమ గ్రామానికి నీటిపారుదల సౌకర్యాలను కలుగచేయాలని అర్థించారు.

మునికిపల్లినుంచి కేశనపల్లికి 2½ లక్షల రూపాయల ఖర్చుతో సేద్యానికి ఒక కాలువను ఏర్పాటు చేయుంతగలమని మంత్రి హామీ ఇచ్చారు.

పంచాయతీ అధ్యక్షునకు గ్రామస్తులు గ్రామాభివృద్ధికి ఆయన చేసినసహకారానికి చిహ్నంగా అదు బంగారు పతకాలను బహూకరించారు.

ఇక్కడ నుంచి మంత్రి పెదపట్నం అగ్రహారం వెళ్ళారు. అక్కడ నగరం సమితి అధ్యక్షులు శ్రీ బి. వి. సత్యనారాయణమూర్తి విందు చేశారు.

తర్వాత మంత్రి అన్నవరప్పలో బహిరంగ సభలో పాల్గొని మామిడి కోడూరు వెళ్ళారు.

పొన్నూరులో చక్కెర పంపిణీ

న్యాయంగా జరగడంలేదని రేట్ పేయర్స్ సంఘం విమర్శ

పొన్నూరు, జూన్ 2— పొన్నూరు టౌన్ వెల్ఫేర్, రేట్ పేయర్సు అండ్ టైపెన్సు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శ్రీ కొత్తమాసు ప్రకాష్రావు అధ్యక్షత సమావేశమై, పొన్నూరు పట్టణంలో ప్రస్తుతం అమలులోవున్న వంతదార పంపిణీ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ తీరుతెన్నులు లేని విధంగా చక్కెర పంపిణీ జరుగుతున్నదని. ప్రజలు రాలా బాధలకు గురికావలసి వస్తున్నదని పత్రిక పంపిణీకి కాస్త వద్దని బాగుండునని యీ విధానాన్ని అమలుజరుపవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ప్రభుత్వంవారు అంగీకరించినచో యీ సంఘం గ్రామములోని ప్రతి కుటుంబానికి కాస్త్రుల పంపిణీయందుకు తమ సంపిద్రక్షణ వెచ్చబుచ్చుతున్నట్లు కూడా తీర్మానించింది.

భద్రాచలంలో పంచదార కొరత

బెల్లం ధరకూడా విపరీతంగా పెరుగుదల

భద్రాచలం, జూన్ 2— గత కొద్ది రోజులుగా ఇక్కడ పంచదార లభించక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ఎక్కువ ధరకు బ్లాక్ మార్కెట్లో కూడా పంచదార లభ్యంకావడంలేదు. ఇదిలా వుండగా, బెల్లం ధర విపరీతంగా పెరిగింది. ఇప్పుడు బెల్లం కిలో రూపాయి 25 నయా పైసల వంతున విక్రయించబడుతున్నది. అంటే బెల్లం ధర, పంచదారకంటే ఎక్కువగా వున్నది.

ప్రభుత్వం సత్వర తర్యలు గైకొనాలని ప్రజలు కోరుతున్నారు.

పాలకొల్లులో వక్తృత్వపు పోటీలు

పాలకొల్లు, జూన్ 2— పాలకొల్లు శ్రీ సత్యభారతీ నాట్యకళా సమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో కందుకూరి గురజాడ, వివేకానంద కళా జయంత్యుత్సవాలను జరపడానికి నిశ్చయించారు.

ఆ సందర్భంలో డిబేటింగ్, నాట్య ప్రదర్శనలపోటీలు కూడా జరుపుతారు. ఈ పోటీలు జూన్ 18 వ తేదీన జరుగుతాయి. డిబేటింగ్‌కు ప్రవేశ రుసుము మూడు రూపాయలు. నాట్యానికి ఐదు రూపాయలు.

ప్రవేశ రుసుం. దరఖాస్తులతో సహా జూన్ 10 వ తేదీలోగా "ఆచార్య ఎన్. కె కార్యదర్శి, శ్రీ సత్యభారతీ నాట్య కళా సమితి, పాలకొల్లు"కు పంపించాలి. డిబేటింగ్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులు; నాట్యంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇవ్వబడతాయి.

అర్బాపురం కో-ఆపరేటివ్ బ్యాంకి డైరెక్టర్‌గా ఎన్నికైన శ్రీ పొన్నాడ చలపతిరావు

కాపవరంలో హరిజన దినోత్సవం

హరిజనులచే శ్రమదానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజానగరం, జూన్ 2—తూర్పుగోదావరి జిల్లా రంగంపేట పంచాయతీ సమితి ఆధ్వర్యాన, మే 30వ తేదీన, కాపవరంలో హరిజన దినోత్సవం జరిగింది.

ఈసందర్భంగా హరిజనవాడలో వాలుగు వర్గాలు ఇబ్బారోడ్లు, అడు వర్గాలుగు ముడుగుసీటి పారుదలకాల్వలు, హరిజనులు శ్రమదానంతో నిర్మించారు. గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, రక్షణ గ్రామీణ బ్యాంకులలో 68 మంది హరిజనులు చేరారు

నాటి సాయంత్రం సమితి అధ్యక్షులు శ్రీ వుండవల్లి వీరవెంకట లక్ష్మీపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో బ్లాక్ డెవెలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ గొడవర్తి సుబ్బారావు సోషల్ యెడ్యుకేషన్ ఆర్గనైజర్ శ్రీ ముదుకుట్ల కృష్ణమోహన్‌సేన్, పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ మల్లూరి రామారావు, పంచాయతీ విస్తరణాధికారి ఎ. ఎస్ వెంకటాచారి, పశువైద్య విస్తరణాధికారి డాక్టర్ సలాది సుబ్రహ్మణ్యం, ముఖ్యసేవిక కుమారి నూరవుసేవి విమల, వెంకటాచారుల పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ నాగులపల్లి మూర్తిరాజా హరిజన దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

అంతకుముందు శ్రీ గొడవర్తి సుబ్బారావు- "శ్రీ లక్ష్మీపతి బాలవిహార్"కు ముఖ్య సేవిక కుమారి నూరవుసేవి విమల, కాపవరం మహిళామండలివారి "చేతివృత్తుల ప్రదర్శన"కు ప్రారంభోత్సవం చేశారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ గూనాలదాసిడు కోరికపై, కాపవరం హరిజనవాడకు, సమితి అధ్యక్షులు శ్రీ లక్ష్మీపతిరావు "సుభాషినగర్" అని పేరుపెట్టారు.

విలేజిలెవెల్ వర్కర్ శ్రీ కోమల సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

శ్రీకాకుళం మునిసిపల్ సెషనల్ వర్కర్స్ యూనియన్

శ్రీకాకుళం, జూన్ 2—ఆంధ్ర మునిసిపల్ లోకల్‌బోర్డు సెషనల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంస్థ అయిన శ్రీకాకుళం మునిసిపల్ సెషనల్ వర్కర్స్ యూనియన్ వార్షిక సమావేశం ఇటీవల జరిగింది.

శ్రీ కోటగిరి వీరయ్య అధ్యక్షత వహించారు శ్రీ జాలగడుగుల అప్పయ్య కార్యదర్శి నివేదికను సమర్పించారు.

శ్రీకాకుళంలో ప్రజారోగ్య శాఖ నిబంధనలు పెంచాలని, 1-10-59 తేదీ నుంచి 1-11-61 వరకు రావలసిన కంపెన్సేటరీ అలవెన్సులు. బకాయిలు చెల్లించాలని తీర్మానించారు.

శ్రీయుతులు అర్జా లక్ష్మయ్య (అధ్యక్షులు) అర్జా రాజప్పడు (ఉపాధ్యక్షులు) కళ్ళాజి రాజయ్య (కార్యదర్శి). జి. గురవడు (సహాయకార్యదర్శి) అర్జా ఎర్రయ్య (కోశాధికారి). మరి 12 మంది సభ్యులతో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

విశాఖపట్నం : స్థానిక కమర్షియల్ ఎంప్లాయీస్ యూనియన్ వార్షిక సభ్యుల మండలి సమావేశం గత 26 వ తేదీన జరిగింది 1963-64 సంవత్సరానికి ఈక్రింది వారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీయుతులు ఎం. ఎస్. శాస్త్రి (అధ్యక్షులు) కామరాజు (ఉపాధ్యక్షులు) టి ఎం. కృపాకరరావు (ప్రధాన కార్యదర్శి) బి. సూర్యనారాయణ (సంయుక్త కార్యదర్శి) ఎన్. వి. సుబ్బారావు (కోశాధికారి).

మండపాక అగ్నిబాధితులు

శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్‌చే నగదు విరాళం

మండపాక, జూన్ 2 — తణుకు తాలూకా మండపాక గ్రామంలో గల 21 వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో 220 ఇండ్లు దగ్ధమైనవి అని సుమారు 65 నుంచి 70 వేల వరకు నష్టం వుంటుందని అంచనా వేయబడింది.

ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ (ఎం.ఎల్.ఎ.) ఆంధ్రసుగర్స్ లిమిటెడ్ తరపున 500 రూపాయలు. అక్కమాంబ టెక్స్‌టైల్స్ తరపున 500 రూపాయలు అగ్నిబాధితుల సహాయార్థం విరాళంగా యిచ్చారు.

గ్రామమునసబు, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అగ్నిబాధితులకు రెండు రెండు రోజులపాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు.

భోజనం ఏర్పాట్లకు గ్రామస్తులు కూడా సహకరించారు.

ఆంధ్రసుగర్స్‌కు చెందిన ఉద్యోగులు ఒక రోజు జీతాన్ని అగ్నిబాధితులైన తమ ఫ్యాక్టరీ కార్మికులకు ఒక్కొక్కరికి 25 రూపాయలవంతున ఇచ్చారు అదేవిధంగా ఆంధ్ర సుగర్స్ ఎంప్లాయిస్ యూనియన్ వారు అగ్నిబాధితులైన తమ సిబ్బందికి ఒక్కొక్కరికి 10 రూపాయల వంతున, శ్రీ అక్కమాంబ టెక్స్‌టైల్స్ ఎంప్లాయీస్ యూనియన్ అగ్ని బాధితులైన తమ యూనియన్ సభ్యులకు 25 రూపాయల వంతున విరాళం ఇచ్చారు.

అగ్ని బాధితులకు ఒక్కొక్కరికి రెండు జాకెట్లు, జాకెట్ యివ్వడానికి ఏర్పాట్లు చేయబడినవి.

రంగంపేట సమితి స్థాయీ సంఘాల సమావేశం

వివిధ కార్యక్రమాలకు సొమ్ము కేటాయింపు

రాజానగరం, జూన్ 2— తూర్పుగోదావరి జిల్లా రంగంపేట పంచాయతీ సమితి 1, 3, 5 స్థాయీ సంఘాల సమావేశాలు, మే 29 వ తేదీన, సమితి అధ్యక్షులు శ్రీ వుండవల్లి వీర వెంకట లక్ష్మీపతిరావు అధ్యక్షత జరిగాయి.

ఈ సమావేశాలలో, మధ్రివారలోని మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతుకు రు 7, 980 లు, రైతులకు ఆయిల్ ఇంజనులను కొనుక్కొనేందుకు అప్పు నిమిత్తం రు 4, 000 లు, జి. దొంతిమూడులోని మంచినీళ్ళ చెరువుమరమ్మతుకు రు 1500 లు రైతులకు చేనుకాలి విత్తనాలను సరఫరా చేసే దుకుగాను రు 2870 లు, రంగంపేటలోని హరిజనవాడలో మంచినీళ్ళ నూతి వద్ద శ్రీలకు స్నానాల గది నిర్మించడానికి రు 550 లు మంజూరు చేస్తూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ జలసూత్రం సీతారామశాస్త్రి ఆకస్మిక మృతి

విజయవాడ, జూన్ 2— స్థానిక (గాంధీనగరం) హిందూ హైస్కూలు సంస్కృత పండితుడు శ్రీ జలసూత్రం సీతారామశాస్త్రి మే 19వ తేదీన వారి స్వగ్రామం కొలకలూరులో ఆకస్మికంగా గుండెపోటువల్ల మృతిచెందారు. వీరి వయస్సు సుమారు 35 సంవత్సరాలు వీరి కొక కుమారుడున్నారు. వీరు సుమారు పదిసంవత్సరాలుగా 'విజయవాడ సంస్కృత పాఠశాల'ను కోటిమిత్రుల సహకారంతో నిర్వహించి సంస్కృత భాషాభివృద్ధికి కృషి చేశారు.

అయ్యపరాజుపాలెం వద్ద పడుగుపాటుకు ఒకరిమృతి

కందుకూరు, జూన్ 1 — కొండపి పంచాయతీ సమితి గ్రామమైన, అయ్యపరాజుపాలెంవద్ద ముప్పైసంవత్సరాల వయస్సు గల ఒక వ్యక్తి ఒంగోలుతాలూకా బూదాడ వాస్తవ్యుడని తెలుస్తున్నది. పరవపాలెం నుంచి వస్తూవుండగా గత నెల 27 వ తేదీన పిడుగుపాటుకు గురై మరణించాడు.

పొన్నలూరి సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ సుబ్బయ్య శవపంచాయతీ చేశారు.

"పౌరుల సంక్షేమానికి సమైక్యంగా కృషి"

నెల్లూరు పురపాలక సంఘంలో కాంగ్రెసు సభ్యులకు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, జూన్ 2—

స్థానిక పురపాలక సంఘం సభ్యులు తమతమ విభేదాలను విస్మరించి, పట్టణ పురోభివృద్ధికి, సమష్టి సంక్షేమానికి సమైక్యతతో కృషి చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సూచించారు.

నిన్న సాయంత్రం ఆయన ఇక్కడ రంగమహల్‌కు ఎదురుగా మునిసిపల్ భవనానికి శంకుస్థాపన చేస్తు పట్టణ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ వర్గం వారు, వైస్ చైర్మన్ వర్గంవారు పరస్పరారోపణలు చేసుకొనడాన్ని ప్రస్తావించి పై విధంగా సూచించారు.

ఈ మునిసిపల్ భవనంలో కొమ్మిడి షాపులను ఏర్పాటు చేయనున్నారు.

నెల్లూరు పురపాలక సంఘ పరిపాలన వ్యవహారాలలో శ్రీ మహమ్మద్ యాహ్యాలి నాటి నుంచి తక్కువని సంప్రదాయాలున్నవని అదే సంప్రదాయం, ఐక్యత తన చైర్మన్ పదవి కాలంలో కూడా పాటింపడం జరిగినది. శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

పురపాలక సంఘ సభ్యులలోని అనైక్యతను ఆయన ఖండించారు. అనైక్యతతో, విభేదాలతో వ్యవహరించే కౌన్సిల్‌వల్ల ప్రజలను చిన్నచూపు వుండడమేకాక, పరిపాలన సిబ్బందికి కూడ చులకనగా వుంటుందని, చెప్పుకోదగు అభివృద్ధి పనులు ఏమీ జరగవని ఆయన అన్నారు.

ఈ పరిస్థితిలో కౌన్సిల్ ఆమోదించు తీర్మానాలకు ఎలాంటి విలువ యివ్వడం జరగదని ఆయన వివరించారు. ఇకనైనా కాంగ్రెస్ కౌన్సిలర్స్ తమ విభేదాలను విస్మరించి కృషి చేయాలని, లేకపోతే వచ్చే ఎన్నికలలో ఓటర్లు వీరికి తగిన సమాధానం చెప్పగలరని ఆయన హెచ్చరించారు.

పట్టణ పౌర అవసరాలను ఆయన ప్రస్తావించి, మురుగునీరు పారదల పథకం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, ఈ విషయంలో ఆందోళన కొనసాగించాలని శ్రీ సుబ్బారెడ్డి సూచించారు.

నీటి సరఫరాకు సంబంధించిన పనులు మాత్రం వచ్చే మూడునెలోలను పూర్తి కాగలవని ఆయన హామీ యిచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వి. రాజగోపాల్ అధ్యక్షత వహిస్తూ, శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి నెల్లూరు పట్టణ పురపాలక సంఘం అధ్యక్షులుగా చేసిన గణనీయమైన కృషిని ప్రసంశించారు.

కమిషనర్ శ్రీ జి. నరసింహస్వామి వివేచికను సమర్పించారు.

చైర్మన్ శ్రీ లక్ష్మీకాంత్ వందన సమర్పణ చేశారు.

నెల్లూరు మునిసిపల్ పరిపాలన నిర్వహణ

ఉపాధ్యక్షుని విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జూన్ 2—స్థానిక పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి తాను ప్రతిపాదించిన కాల్ అటెంషన్ నోటీసుపై మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ, స్థానిక పురపాలక సంఘం పరిపాలన నిర్వహణను తీవ్రంగా విమర్శించినారు.

పట్టణంలో మంచినీటి కొరత నివారణకు అవసరమయిన తర్య గైకొనలేదని, అనీటికి పాల్పడుతున్నారని, ఉద్యోగ నియమకం కులతత్వంతో జరుగుతున్నదని ఆరోపించారు.

పురపాలకసంఘం సమావేశానికి చైర్మన్ శ్రీ పి. లక్ష్మణగుప్త అధ్యక్షత వహించారు.

పట్టణాభివృద్ధి తర్యలు గైకొనగలమని హామీ నిచ్చిన పక్షంలో ఆనీటికి సంబంధించిన అనేక ఉదాహరణలను వారి దృష్టికి తీసుకురాగలమని కూడా శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

మంచినీటి కొరత, పంచదార కొరత లాంటి సమస్యలపై చైర్మన్ ఆవలంబించవైఖరిని ఆయన విమర్శించారు.

కార్ అటెండెన్స్ తీర్మానాన్ని శ్రీ జి. వి సుబ్బారెడ్డి బలపరచారు.

ప్రతిపక్ష నాయకులు డాక్టర్ పి. వి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అస్పష్టమైన ఆరోపణలు చేయడం సబబు కాదని, ఈ విషయాలను మినిట్స్ నుంచి తొలగించాలని సూచించారు.

చైర్మన్ లక్ష్మణ గుప్త మాట్లాడుతూ తనపై కలతత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపణ చేయడం ఆశ్చర్యంగా వున్నదని ఈ విషయంలో దర్యాప్తుకు సిద్ధమేనని అన్నారు. పక్షమ ఆధారంతో అనీటికి ఆరోపణలను తన దృష్టికి తీసుకు వచ్చిన పక్షంలో తగు తర్య గైకొనగలనని ఆయన హామీనిచ్చారు, రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా వున్నదని ఆయన అంగీకరించారు, వీటి కొరకును నివారించడానికి వీలుగా మూడవ మోటారు ఇంజన్‌ను వచ్చే నెలలో పనిచేయించడానికి సుబ్బారాయుడు అనేక ప్రశ్నలు వేశారు.

పట్టణంలో అక్రమ అక్రమణల విషయమై తర్క జరుగు సందర్భంలో గందరగోళ పరిస్థితి తేర్పడినది. తప్పుడు దస్తావేజులు యిచ్చి బ్యాంక్ యజమానుల వద్దనుంచి అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్నారని డాక్టర్ వి వి. రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఈ విషయంలో కొందరు కౌన్సిలర్స్ కూడా సంబంధం వున్నదని ఆయన ఆరోపించారు.

కొందరు కౌన్సిలర్స్‌కు కూడా సంబంధం వున్నదనే ఆరోపణలపట్ల శ్రీయుతులు వి. సుబ్బారాయుడు. వరసింహం అభ్యంతరం చెబుతూ వారిపేర్లుచెప్పాలని లేక ఆరోపణలు ఉపసంహరించు కోవాలని పట్టుపట్టారు. అయితే ఇదుకు డాక్టర్ రామకృష్ణారెడ్డి అంగీకరించలేదు

ఈ సమస్యపై తర్క పాయిగా పరిణమించి బ్యాంక్ యజమానులపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించారు. బ్యాంక్ యజమానుల వ్యక్తిగత రంగగరం లేకుండా పరోక్షకమైన విధానాన్ని రూపొందించడానికి కమిటీని నియమించు అధికారాన్ని చైర్మన్‌కు ఇచ్చారు.

పట్టణంలో వంతదార కొరత నివారణకు కలెక్టర్ సత్వర తర్యలు గైకొనాలని అభ్యర్థిస్తూ తీర్మానించారు. మునిసిపల్ డ్రైవర్‌వల్ల పోలీసు అధికారి ప్రవర్తనను విరసిస్తూ ఆ అధికారిపై తగు తర్యలు గైకొనాలని మరొక తీర్మానంలో పేర్కొన్నారు.

ఇండియా ఆర్థికాభివృద్ధి

ఇతర దేశాల దాడినుంచి రక్షణకు అవసరమని లోహియా వివరణ

బొంబాయి, జూన్ 2—ఇండియా ఆర్థిక రంగంలో అభివృద్ధిని సాధించలేని పక్షంలో ఇతర దేశాల నుంచి సంభవించగల దాడి ప్రమాదం నుంచి రక్షించు కొనగలదని సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్‌లోహియా నిన్న ఇక్కడ తన గౌరవార్థం జరిగిననభలో ప్రసంగిస్తూ చెప్పారు. ఇండియా చైనా కంటే ఆర్థికంగా బలహీనపడి వున్నదని. ఈ కారణంగానే ఇండియా ఉత్తర సరిహద్దులో ఇటీవల జరిగిన పోరాటంలో చెమకుణ వేయవలసి వచ్చినదని ఆయన చెప్పారు.

ఇండియా సైనిక బలంలోను; నిర్మాణంలోనుగల లోపాలు. బలహీనతలుకూడా సరిహద్దు సమరంలో ఇండియా అవజయాలకు కొన్ని కారణాలు కావచ్చునని డాక్టర్ లోహియా వాక్రువ్వారు.

ఒకదేశంలోని ఆంతరంగిక విధానాలు ప్రజలకు ఉపయోగకారిగా వున్నపక్షంలోనే ఆదేశ విదేశాంగ విధానం కూడా విజయవంతం కాగలదని ఆయన చెప్పారు

ఆంతర్జాతీయ సమస్యలపై అభివృద్ధికర విధానాలను అనుసరిస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికి, ఆంతరంగిక సమస్యల విషయంలో అభివృద్ధి నిరోధక విధానాలను అనుసరిస్తున్నందువల్ల ఇండియా వైదేశికనీతి విఫలమైనదని శ్రీ లోహియా పేర్కొన్నారు.

రాజధానిలో...

రంజని సాహితీ సమితి ఆధ్వర్యాన ఎ. జి ఆఫీసు ఆవరణలో 29 వ తేదీన జరిగిన సారస్వత సమావేశానికి శ్రీ పిడదవోలు వెంకటరావు అధ్యక్షత వహించారు.

శ్రీ విడదవోలు వెంకటరావు గారు మాట్లాడుతూ ఆంధ్ర, తెలుగు అన్న పదాల మధ్యగల భేదాన్ని వివరిస్తూ ఆంధ్ర అన్నది దేశం పేరని, తెలుగు భాష పేరని ఆంధ్ర దేశం కంటె తెలుగు పూర్వం నుంచి వున్నదని, మన తెలుగుకు సంస్కృత పదాలు మన దేశ భాషలన్నిటిలో కన్నా ఎక్కువగా తెలుగులోనే కలిసి పోయినాయని అన్నారు.

గేయ కవిత్వం హృదయం నుంచి ఉప్పొంగి వచ్చి ఎదుటివారి హృదయాలను స్పందిస్తుందని గుండెను గాయం తగిలినప్పుడు గేయం వస్తుందని గేయ రూపానికి అందుకనే విశిష్ట స్థానం వచ్చిందని శ్రీ అమరేంద్ర అన్నారు.

శ్రీ ఇనుకల్లి దక్షిణామూర్తి రంజని కార్యకలాపాలను ప్రశంసించి వక్తలకు, అభినందనలు తెలియజేశారు. సమావేశానికి దాజైనవారిలో శ్రీయుతులు దేవులపల్లి, వెంకటకృష్ణశాస్త్రి, పాలగుమ్మి విశ్వనాథం, అబ్బూరి గోపాలకృష్ణ మొదలైనవారు వున్నారు.

నీరాసొసైటీల విధానం

బందరు సభలో శ్రీ గొతు లచ్చన్న విమర్శ

బందరు, జూన్ 2—కృష్ణా జిల్లా గీత పారిశ్రామికుల సంఘం కార్యకర్తల, నాయకుల సంయుక్త సమావేశం కృష్ణా జిల్లా వెనకబడిన జాతుల సంఘ కార్యాలయ భవనంలో శ్రీ బత్తెన మార్కండేయులు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర గీత పారిశ్రామికుల సంఘం అధ్యక్షులు శ్రీ గొతు లచ్చన్న ప్రసంగిస్తూ పట్టుపత్వం అమలు జరుపుకున్న నీరా సొసైటీ పాటుల పద్ధతిలో లోపాలను విశదంగా వివరించారు. ఈ పాటలలో ఈ వృత్తి తెలియని కొందరు దళారులు నీరా సొసైటీలను పాడి ఆ వృత్తిపై ఆధారపడిన గీత పారిశ్రామికులకు అన్యాయం తలపెట్టారని అన్నారు.

ఆగస్టు నెలలో మహాసభను నిర్వహించడానికి ఆహ్వాన సంఘాన్ని నియమించారు శ్రీసదమబి కోటేశ్వరరావును అధ్యక్షుడిగా, శ్రీ కొనకళ్ళ గణపతిని అర్గనైజరుగా ఎన్నుకున్నారు.

రైలువేళల మార్పులు: సూచనలకై విజ్ఞప్తి

అనకాపల్లి, జూన్ 2—దక్షిణ రైల్వే వినియోగదారుల సలహా సంఘ సభ్యులు శ్రీ గ్రంధి రామకృష్ణారావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"దక్షిణ రైల్వే వినియోగదార్ల సలహా సంఘం జూన్ ఆఖరు వారంలో మద్రాసులో సమావేశమై ఆర్డినరీ ఒకటవతేదీ నుంచి అమలులోకి వచ్చు రైలు వేళలు గురించి తర్కిస్తారు. ఆ సమావేశమునందు తర్కించబడు వలసిన రైళ్ళు, రయిలు వేళలకు సంబంధించిన అంశాలున్నచో వాటిని జూన్ ఎనిమిదవ తేదీలోగా ఈ క్రింది చిరునామాకు పంపగోరుతున్నాను :

"గ్రంధి రామకృష్ణారావు, దక్షిణరైల్వే వినియోగదార్ల సలహా సంఘం సభ్యులు, అనకాపల్లి, విశాఖ జిల్లా"

జాయింట్ సెలెక్ట్ కమిటి సమావేశం

హైదరాబాద్, జూన్ 2— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లు (1962) పరిశీలించే జాయింట్ సెలెక్ట్‌కమిటీ సమావేశం. ఇక్కడ శాసనసభాభవనంలోని కమిటీ కార్యాలయంలో 17 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది.

గుంటూరు షాప్ ఎంప్లాయీస్ యూనియన్

నూతన కార్యవర్గం ఎన్నిక

గుంటూరు, జూన్ 2— స్థానిక షాప్ ఎంప్లాయీస్ యూనియన్ వర్తకసభ్య మండల సమావేశం గత 26 వ తేదీన శ్రీ యుండూరి నాగేంద్రం అధ్యక్షతన జరిగింది 1963 64 సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు బూర్లె వెంకటసుబ్బారావు (అధ్యక్షుడు). రేగవల్లి సత్యనారాయణరావు (ఉపాధ్యక్షుడు). కోట వెంకటేశ్వర్లు (కార్యదర్శి). మందపాలి సుబ్బారావు (సహాయ కార్యదర్శి) సొము వెంకటరావు (కోశాధికారి.)

శ్రీయుతులు యర్రమల్లి వెంకటేశ్వరరావు, సంకా కోటేశ్వరరావు, ది వ్వెల వెంకట హనుమంతరావు, అప్పం రాధాకృష్ణయ్యమూర్తి, గుదినాడ కేశవరావు మిట్టపల్లి సూర్యప్రకాశరావు, తూనుగుంట్ల కృష్ణమూర్తి, నరహరిసెట్టి ఆంజనేయులు నాయుడు, కోట పుల్లారావు, అయినవోలు కృష్ణమూర్తి (సభ్యులు)

26 వ తేదీన సాయంత్రం యూనియన్ 19 వ వార్షికోత్సవం జరిగింది, శ్రీ పుప్పాల మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం.ఎల్ ఎ). శ్రీ టి రామారావు ప్రసంగించారు.

తునిలో హనుమజ్జయంతి

తుని, జూన్ 2— స్థానిక పోలీసు నూతి వద్దనున్న శ్రీ భక్తకోదండ సీతారామాంజనేయస్వామి వారి ఆలయంలో ఇటీవల శ్రీ హనుమజ్జయంతి షష్ఠమ వార్షికోత్సవాలు జరిగాయి. అంకురారోపణ. సంకల్పము. ఆచార్యఋత్విగ్వరణాగ్ని ప్రతిష్ఠాపనము, జపములు, హోమములు; తర్పణములు జరిపారు.

ఈ సందర్భంలో అరువేల మంది విందు పేదలకు అన్నదానం జరిపారు. రాత్రులందు నాటక, నాటకాలను ప్రదర్శించారు. ఈ పైకార్యక్రమాలలో శ్రీ భక్తకోదండ సీతారామాంజనేయ స్వామివారి ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ నల్లూరి తక్రవర్తుల సుబ్బకుమార వెంకట రంగారావుగారు, వారి సోదరులు శ్రీ త్యగరాజదత్తుగు తమ్మయ్య, శ్రీ నూకల శ్రీరాములు శ్రీ భక్తకోదండ సీతారామాంజనేయ సమాజం (తుని) వారు జరిపారు.

1964 లోగా పంటాల్‌నుంచి విదేశాలకు వైట్ ఇంజనీరింగ్ ఉత్పత్తులు ఎగుమతులు మూడింతలుగా - అంటే 25 లక్షల రూపాయల మేరకు పెరగగలవని భావిస్తున్నట్లు తండీపర్ వార్త.

ఆకాశవాణి

మంగళవారం, జూన్ 4

(శక 1885 జ్యేష్ఠ 14)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు. 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 భక్తిరంజని. 6-55 సూక్తిముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు. 7-15 నేటి విశేషం, 7-20 తత్వరంగం-కదంబ కార్యక్రమం. 7-30 భీమ్‌సేన్ జోషీ. 8-00 ఆంగ్లమున వార్తలు. 8-15 దేశభక్తి గేయాలు. 8-30 పుల్లెలపేరి సోమయాజులు: పయోనిధి. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే). 1-00 వనితావాణి. శ్రీల కార్యక్రమం. 1-30 భారత దేశం-చైనా భూతం (రూపకం). 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 సాహిత్య సంధ్యా-సాహిత్య కార్యక్రమం. 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుంచి రిలే). 8-00 పాంచజన్యం (రూపకము) 8-30 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు. 8-55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఇండియా డ్రాగన్. 9-30 ధ్రువచరిత్రం, 10-30 ఆంగ్లమున వార్తలు, 10-35 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే). 6-55 సూక్తిముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు. 7-15 ప్రముఖాంశం. 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ. 7-30 ఉషాబిందు గీత్. 7-45 రాగమంజరి. 8-00 ఆంగ్లమున వార్తల

ఆసియా దేశాలకు ఇండియా సహాయం

కొలంబో ప్రణాళిక పరంగా రు. 1.2 కోట్ల సాంకేతిక సహాయాన్ని అందజేసినదట

న్యూఢిల్లీ, జూన్ —2

ఆసియా దక్షిణ ప్రాంతం, ఆగ్నేయాసియా దేశాలలో సహకార ఆర్థికాభివృద్ధి నిమిత్తం కొలంబో ప్రణాళిక కింద ఇండియా 1.2 కోట్ల రూపాయల విలువచేసే సాంకేతిక సహాయాన్ని అందజేస్తున్నట్టు తెలియవచ్చింది.

1950 లో కొలంబో ప్రణాళికను ప్రారంభించినప్పటి నుంచి, ఇప్పటివరకు వివిధ రంగాలలోని శిక్షణ సంస్థలలో బర్మా, సింహళం, ఇండోనీసియా లావోస్, మలయా ఫిలిప్పైన్స్ మార్షియస్, నేపాల్, న్యూజిలాండ్ ఉత్తర బోర్నియో పాకిస్తాన్, సింగపూర్, సారవాక్, థాయిలాండ్, వియత్నామ్ ఆస్ట్రేలియా, జపాన్‌లకు రెండు వేలకుపైగా నిపుణులను కేటాయించినట్టు తెలియవచ్చింది.

1961-62 సంవత్సరంలో కొలంబో ప్రణాళిక సభ్యదేశాలకు చెందిన 369 మందికి ఇండియాలో వివిధ సాంకేతిక సంస్థలలో శిక్షణశాలలు నిర్వహించబడినవి.

ఆసియా ప్రాంతం దేశాలలో సాంకేతిక సహాయాన్ని విస్తృత ప్రాతిపదికపై అందజేసినది ఒక్క భారతదేశమేనని తెలుస్తున్నది.

ఆగ్నేయాసియా దేశాల వారికి ఇండియాలో విద్య, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, గణాంక శాస్త్రం, ఆటవీ శాస్త్రం, మత్స్యశాస్త్ర, సమాజాభివృద్ధి, సహకారం, వ్యవసాయం, వైద్యశాస్త్ర, ఆరోగ్యం ఆర్థిక ప్రణాళిక, విద్యుత్శక్తి, ఇంధనాభివృద్ధి రవాణా కమ్యూనికేషన్లు ఇన్సూరెన్సు బ్యాంకింగు, చార్టర్డ్ ఎక్కౌంటెన్సీ, బడ్జెట్టు విధానం, పన్నుల విధానం, చేనేత వస్త్రాల ఉత్పత్తి, రంగాలలో శిక్షణశాలలు నడగ జేయబడినవి.

ఇండియాలో సాంకేతిక శిక్షణలు అవసరాలు విశేషంగా వున్నప్పటికి అనేక మంది ప్రజలలో ఇతర ఆసియా దేశాలకు భారత ప్రభుత్వం తన సాంకేతిక నిపుణుల సహాయాన్ని అందజేసింది.

ఇప్పటి వరకు బర్మా, సింహళం, ఇండోనీసియా మార్షియస్ మలయా సింగపూరు వియత్నామ్ దేశాలకు ఇండియానుంచి 52 మంది సాంకేతిక నిపుణులు వెళ్ళారు.

వీరుగాక ఇండియా సహాయ పథకం కింద నేపాల్‌కు మరికొంత మంది భారత సాంకేతిక నిపుణులు వెళ్ళారు.

సెంట్రల్ సెక్రటేరియట్ భవనంలో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, జూన్ 2—హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో వున్న సెంట్రల్ సెక్రటేరియట్ దక్షిణ బ్లాకులోని ఒకగదిలో మొన్నరాత్రి అగ్నిప్రమాదం సంభవించినది.

అగ్నిమాపక దళాలు వెంటనే వెళ్ళి వదిహేను నిముషాలలో మంటలు నార్పివేశాయి.

ఈ అగ్నిప్రమాదంలో హోం మంత్రిత్వ శాఖకు చెందిన ప్రాముఖ్యంకాని కొన్నిపుస్తకాలు, కొంత వర్తితరు తగులబడిపోయినట్టు తెలుస్తున్నది.

ఈ అగ్నిప్రమాదానికి కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

ప్రవంతం బ్యాంకి రైల్వే ఇంజనీరు శ్రీ జె. బ్రెయిట్ మే 31 వ తేదీన వాల్తేరు నుంచి మద్రాసునచ్చి, అమరునాడు హార్బరు, సెంట్రల్ స్టేషన్‌ను, రైలు పెట్టెల ఫ్యాక్టరీ సందర్శించారు.

సగం ధరకంటే తక్కువ!

15 రోజులవరకు మాత్రమే

POCKET RADIO

WAS Rs70 NOW only Rs29

మిక్కిలి ఆశ్చర్యకరమైనవార్త జపాన్ కనిపెట్టిన నిజమైన వాకెట్ రేడియో. బ్యాటరీ. విద్యుచ్ఛక్తి అవసరంలేకుండా పనిచేసే ది ప్రపంచంలో ఏ రేడియో స్టేషన్ నుంచైనా వార్తలు, సంగీతం ఏ వేళనైనా స్పష్టంగా మీ చెక్కుచెదరకుండా వినవచ్చును జపాన్ తయారీ క్రిస్టల్ సీసర్ మంచి సున్నితంగా వినవచ్చును. పాకెట్ రేడియో ధర 29/- ఇది మాత్రమే పోస్టేజి 2/-లు. జీవితకాలపు గ్యారంటీ చేరుచే తదుపరి వినవచ్చును ఇండియాలో మాత్రమే లభిస్తాయి ఇప్పుడే డబ్బు పంపవద్దు పోస్టుపేమెంట్ మీద్వారా పంపుతాము ఈ అవకాశం పోగొట్టుకోకండి పరుగు పరిమితంగానే వున్నది వెంటనే వెంటనే.

త్వరపడండి! మీ ఆర్డరు నేడే పంపండి.

Headquarter & General Supplies Co.,
2194-Kalyanpura, Delhi-6.

Printed and Published by B. V. M. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Sri Maria Venkateswara Rao

హైదరాబాద్‌లోని సంజీవరెడ్డినగర్‌లో స్వల్పాదాయ వర్గాల కాలనీకి మొన్న గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీనవాజ్‌జంగ్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

ఉపఎన్నికలలో కాంగ్రెస్ పరాజయం

దర్యాప్తు నిర్వహణకు ఉత్తరప్రదేశ్ పి. సి. సి సుముఖత్వం

లక్నో, జూన్ 2—రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ పరాజయాలను గురించి దర్యాప్తు జరపడానికి ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తన సుముఖత్వాన్ని ప్రకటించింది.

నిన్న ఇక్కడ జరిగిన పి. సి. సి కార్యవర్గం సమావేశం ముగిసిన తర్వాత ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. సి. జైన్ విలేకరులతో మాట్లాడుతూ, జౌన్‌పూర్, అమ్రోహా, ఫరూకాబాద్ పార్లమెంటరీ ఉపఎన్నికల పరిణామాలు రోహా, సౌత్ లాండా అసెంబ్లీ ఉపఎన్నికల పరిణామాలు గురించి చర్చించామని, ఉపఎన్నికల పరిణామాలను గురించి దర్యాప్తు జరపడానికి ఒక సంఘాన్ని నియమించవలసిందిగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీని కోరవచ్చునని సభ్యులందరు అభిప్రాయపడినారని చెప్పారు.

సమావేశానికి హాజరయిన ముఖ్యులందరు దర్యాప్తు సమగ్రంగా వుండాలని సంస్థ విధానాన్ని గురించి ప్రభుత్వ విధానాన్ని గురించి, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల సహకారాన్ని గురించి పరిశీలన జరపాలని కోరారని అయన అన్నారు.

కాంగ్రెస్ పరాజయాలకు కారణమేమిటని అడుగగా దానిపై దర్యాప్తు జరుగుతోన్నందువల్ల కారణాలను వెల్లడించడం మంచిది కాదని, అయితే దర్యాప్తు సంఘం తనను అడిగినప్పుడు తాను తప్పకుండా వారికి తెలియజేయ గలనని అయన చెప్పలేదని సైగా దేశాల మధ్య పరస్పర విశ్వాసం, సదా అవగాహన వుండాలనే ప్రకటించారు.

ఆంధ్ర ప్రాంతంలో విద్యుచ్ఛక్తి పథకాలు

మిగిలిపోయిన వాటిని పూర్తి చేయాలని రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డు నిర్ణయం

చిన్నచిన్న సర్వీసుల విషయంలో ఋణం చెల్లింపుపై పట్టు పట్టరాదని తీర్మానం

హైదరాబాద్, జూన్ 2—

ఆంధ్ర ప్రాంతంలో యేభయి నాలుగు లక్షల రూపాయల మేరకు మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్థ శ్రీశైలం సాగర్ వద్ద గత 30 వ తేదీన శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షతన సమావేశం జరిగినది.

విద్యుచ్ఛక్తి సరఫరా పథకాల విస్తరణకు నెల్లూరు జిల్లా పరిషత్తు నుంచి 2.5 లక్షల రూపాయిల అప్పును స్వీకరించడానికి అంగీకరించారు.

విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టులు) శ్రీ ఎస్ ఎ క్వాడర్, చీఫ్ ఇంజనీర్ (బోర్డు) శ్రీ లక్ష్మీపతి ఈ సమావేశానికి హాజరయ్యారు.

చిన్నచిన్న సర్వీసుల విషయంలో వ్యవసాయ ఋణం యివ్వాలని పట్టుపట్టరాదని కూడా విద్యుచ్ఛక్తి సంస్థ నిర్ణయించినది.

స్వకృత ఋణాలు యిచ్చిన వందల్లో పనులను "అధిక ప్రాధాన్యతతో" నిర్వహించాలని నిర్ణయించారు.

తెలంగాణాలో 190 లక్షల రూపాయిల మేరకు విద్యుచ్ఛక్తి సరఫరా పనులు పెండింగులో వున్నాయి.

విద్యుచ్ఛక్తి సరఫరా నిలుపుదలను గురించి ప్రజలలో ప్రచారం చేయాలని నిశ్చయించారు

లైన్ సిబ్బందికి శిక్షణనివ్వడం మేస్త్రీలు తయారు చేయాలని సూచించడమింగ్ ఇంజనీర్లు సూచించారు.

సర్ పాల్ గోర్ బూత్ లండన్ పయనం

న్యూఢిల్లీ, జూన్ 2—బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్‌గోర్ బూత్ నిన్న విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె దేశాయ్‌ను కామన్‌వెల్త్ కార్యదర్శి శ్రీ పై. డి. అరిసిన్‌ను తెలుస్తున్నది.

"స్వాతంత్ర్య పరిరక్షణకు నిత్య జాగరూకులమై వుండాలి"

బొంబాయి సభలో మంత్రి శ్రీ మురార్జీ దేశాయి వివరణ

బొంబాయి, జూన్ 2—

స్వాతంత్ర్య పరిరక్షణకు అనునిత్యం అప్రమత్తతతో వ్యవహరించాలని, అందుకు అవసరమయిన త్యాగాలను చేయాలనే గుణపాఠాన్ని చైనా దురాక్రమణ మనకు బోధించినదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి నిన్న ఇక్కడ హెచ్చరించారు.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ అంధేరీలో వని అయన పేర్కొన్నారు.

బొంబాయి ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ద్వితీయ శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా హెచ్చరించారు. ఈ శిక్షణ శిబిరంలో వందమంది పాల్గొంటున్నారు.

గతంలో చైనా ఉద్దేశాలను శంకించడానికి ఇండియాకు ఎలాంటి ఆధారాలు లేవని, కేంద్ర మంత్రి చైనా ఎన్నడూ దాడి చేయదని విశ్వాసం. సదా అవగాహన వుండాలనే ప్రకటించారు.

ప్రతి దేశం మరొక దేశాన్ని గురించి అపనమ్మకంతోను అపోహలతోను వ్యవహరిస్తే ప్రతిచోట సంఘర్షణలు తప్పవని అయన వివరించారు.

ఆర్థిక విధానంలో ఇది కూడా ఒక ప్రధాన సూత్రమని ఈ ప్రాథమిక విధానాన్ని ఇండియా శతాబ్దాల తరబడి పాటిస్తున్నదని, ఇది "అంతరాత్మ యుక్తమయిన ధర్మ" మని అంతేకాని, ఏదో విదేశీయ విధానానికి సంబంధించిన శాస్త్రీయ దృక్పథం కాదని కాగా, ఇండియా ఈ విధానాన్ని ఎన్నటికి విడనాడబోదని అయన పేర్కొన్నారు.

హైదరాబాద్ మునిసిపల్ కమిషనర్

హైదరాబాద్, జూన్ 2 — హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ ఎస్. లోకనాథం నిన్న అడిషనల్ కమిషనర్ శ్రీ ధర్మరాజ్‌మధుర్‌కు చార్జి అప్పగించారు.

రెండేళ్ళకితం శ్రీ పి. ఎస్. కాత్రి స్థానంలో శ్రీ లోకనాథం పదవి స్వీకారం చేశారు.

శ్రీ అజిత్‌సింగ్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమితులైనారు. అయన వచ్చే నెలలో తన కొత్త పదవిని స్వీకరిస్తారని భావిస్తున్నారు.

సంత్ ఫతేసింగ్ చే ప్రవాస జీవిత విరమణ

ఆనందపూరు, జూన్ 2—

ప్రవాసంలో 40 రోజులపాటు గడపిన అకాలీ నాయకులు సంత్ ఫతేసింగ్ గురుకలా హోర్ గ్రామానికి సమీపంలో నేటి ఉదయం పునర్దర్శన మిచ్చారు.

చరిత్ర ప్రసిద్ధి గల ఈ గ్రామం హిమాచల ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో వున్నది ఈ గ్రామం ఆనందపూర్‌కు పశ్చిమాన్న దూరంలో వున్నది. దాని చుట్టూ పర్వతాలు, అడవులు, పచ్చటైన కంచెలు వున్నవి. ఈ అడవిలో క్రూర మృగాలు కూడా వున్నవి

సంత్ ఫతేసింగ్‌ను చూడడానికి ఆయన ప్రవాస మంటున్న అడవిలోకి రాజస్థాన్‌లోని ఆయన అనుచరులు, శ్రీనగర్ పిల్లలు మొత్తం 300 మంది కాలినడకన వెళ్ళారు.

శ్రీ సింగ్ తాను వివరించిన గుహనుంచి వెడువలికి రాగానే చూడ వచ్చిన జనసమూహానికి ముకుళిత హస్తాలతో నమస్కరించారు.

"ఆత్మజ్యోతి అన్వేషణలో" సంత్ ఫతేసింగ్ ప్రవాస జీవితాన్ని గడిపాడు

శ్రీ ఫతేసింగ్ ప్రవాస జీవితాన్ని గడిపిన గుహను జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు కూడా సందర్శించారు, ఆయన బలహీనంగా వున్నట్టు కనిపించారు. ఆయన శరీరం బరువు 20 పౌనులు తగ్గినట్టు ప్రచారం చేశారు.

శ్రీ సింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ తాను ప్రవాస జీవితంలో కొంత భాగం ధ్యాన నిష్ఠతోను ప్రార్థనలతో గడిపానని పండ్లు మేకపాలు, టీ పిటిని ఆహారంగా తీసుకున్నానని చెప్పారు.

సంత్ ఫతేసింగ్ ఈ రోజు సాయంత్రానికి అమృతసర్ చేరుకుంటారు. అమృతసర్‌లో ఎర్పాటు చేస్తున్న బహిరంగ సభలో ప్రసంగిస్తారు

సబ్రూమ్ సబ్‌డివిజన్‌లో తుపాను

పదిమంది మృతి చెందినట్టు, 210 మంది గాయపడినట్టువార్త

అగర్తలా జూన్ 2— పెనుతుపానుకు గురైన సబ్ రూమ్ సబ్‌డివిజన్‌లో మృతులసంఖ్య పది వరకు పెరిగింది. గాయపడిన వారు 200 మంది వరకు వుండవచ్చునని అంచనా వేయబడింది.

తుపాను దెబ్బకు గురియైన సబ్రూమ్‌కు సబ్ డివిజన్ ప్రాంతం అగర్తల మధ్య రాత్రిపోకలు మొన్న రాత్రితో పునరుద్ధరించబడ్డాయి.

జిల్లా మెజిస్ట్రేటు స్వయంగా తుపాను దెబ్బకు గురైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు నిర్వహించి వస్తున్నారు.

సబ్రూమ్, బెలోనియా, అమ్రాపుర్‌లో 20 వేల మంది నిర్వాసితులకు వెంటనే వసతి సౌకర్యాలు కల్పించారు.

తుపాను బాధితులకు ఆహార పదార్థాల సప్లయికి ఏర్పాటు చేశారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, తుపాను దెబ్బకు గురియైన కటుంబాలకు తన సానుభూతి తెలుపుతూ త్రిపుర చీఫ్ కమిషనరకు ఒక సందేశం అందజేశారు.

తూర్పు పాకిస్తాన్ తుపానుబాధితులకు సహాయం

కరాచీకి ఇండియా సూచన

న్యూఢిల్లీ జూన్ 2 — తూర్పు పాకిస్తాన్‌లో తుపానుకు గురి అయిన వారికి తాము ఎటువంటి సహాయం చేయవచ్చునని భారత ప్రభుత్వం పాక్ ప్రభుత్వాన్ని అడిగినట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వం మందులను, దుస్తులను పంపించాలని ఎర్పరుచుకుంటే అయితే కరాచీ సమాధానం కోసం ఎదురు చూస్తున్నదట.

ఇది ఇలావుండగా తుపానువల్ల జరిగిన నష్టానికి తన సానుభూతి తెలియజేస్తూ ప్రధాని నెహ్రూ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు ఒక సందేశాన్ని పంపారు.

తూర్పు పాకిస్తాన్‌లో సహాయ కార్యక్రమాలు ప్రారంభం

ఢాకా, జూన్ 2—తూర్పు పాకిస్తాన్‌లో తుపానుకు గురి అయిన ప్రాంతాలలో సైనికులు సహాయ కార్యక్రమాలను ప్రారంభించారు.

తీర ప్రాంత మంతా వీభత్సంగా వున్నదని వారు పేర్కొన్నారు. హాతియా, స్వాన్‌దీప్, జిక్కిర్‌హాట్, మహేశ్‌ఖాలీ మధ్యవున్న వైర్‌లెస్ మార్గాలను పునరుద్ధరించారు.

జిక్కిర్‌హాట్, మహేశ్‌ఖాలీ దీవులలో మృతదేహాలు, భవనాల శిథిలాలు హెచ్చుగా కనబడుతున్నవని అనధికార వార్తలవల్ల తెలియవచ్చింది

కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ ఉపమంత్రిణి శ్రీమతి సౌందరా రామతంబరన్ జూన్ ఒకటవ తేదీన మాట్లాడుతూ త్రిపుర సంక్షేమ కార్యక్రమాలన్నిటిని నిర్వహించడానికి సమగ్ర సాంఘిక సంక్షేమ శాఖను ఏర్పాటు చేయాలని సూచించినట్టు బెంగళూరు వార్త.

బొగ్గుధర టన్నుకు ఆరునయాపైసలు హెచ్చింపు

ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 2 — దేశంలో బొగ్గు ధరను టన్నుకు ఆరు నయాపైసలు హెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది ఈ నిర్ణయం 1963 జూన్ ఒకటవ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

బొగ్గుగనుల కార్మిక వివాదం మధ్యవర్తి యిచ్చిన తీర్పులోని 26 వ అంశం ప్రకారం గనుల యజమానులు కార్మికులకు హెచ్చు వేతనాలను యివ్వవలసి వస్తున్నందున యీ నిర్ణయం తీసికొనబడినదని ప్రభుత్వము ఒక ప్రకటనలో తెలియజేసింది.

లోకసభకు ఉపఎన్నికలలో కాంగ్రెసు ఓటమి

ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం లేకపోవడమేనని రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, జూన్ 2— కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు ప్రజలు సుముఖంగా లేరని, ప్రభుత్వం పట్ల గల విశ్వాసం సడలి పోయినదని, చిత్తూరు, బొంబాయి, అమ్రోహా, ఫరూకాబాద్ రాజకోటలలో జరిగిన ఉపఎన్నికల పరిణామం ఒట్టి తేటతెల్లమవుతున్నదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి నిన్న జరిగిన సభలో మాట్లాడుతూ చెప్పారు.

పార్లమెంటుకు జరిగిన ఈ ఉపఎన్నికల పరిణామాలు ఆయా ప్రాంతాలలోని స్థానిక సమస్యల ప్రాతిపదికపై గాక కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పైననే ఆధారపడి వున్నవని అయన చెప్పారు.

కాంగ్రెసు ప్రభుత్వం తమకు అనవసరమని ప్రజలు తమ ఎన్నికల ద్వారా ప్రకటించారని రాజాజీ వ్యాఖ్యానించారు.

రాజ్యాంగం నిబంధనల రీత్యా కాంగ్రెసు పార్టీ ఈ ఉపఎన్నికల పరిణామాలను తద్వారా ఏర్పడిన పరిస్థితిని గుర్తించాలని లేదా పక్షంలో వచ్చే సాధారణ ఎన్నికలు జరగడానికి ముందే ప్రజలు తగు చర్యలు తీసుకొనగలరని అయన అన్నారు.

ప్రజలు అహింసాయుత పద్ధతుల ద్వారాను, రాజకీయ్యతోను వ్యవహరించిన నయాపైసల క్రాస్ ఇండియన్ పోస్టల్ పక్షంలో ప్రభుత్వం మారడానికి వీలైన ఆర్డరు జత పరచాలి. క్రాస్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్ 1963 జూన్ ఒకటవ తేదీకి తానుపేర్కొన్న ఈ పనిని కాంగ్రెసు ముందుగా అంగీకరించినట్టయితే, మరికొన్ని స్థానాలను కోరినవి ఎన్నికలకు నిలబడి తాము (స్వతంత్రపార్టీ) గెలిచేదీలేదీ తేలిపోగలదని అయన తేల్చిచెప్పారు.

కోయంబత్తూరు సెంట్రల్ జెయిల్‌లోపలవున్న పెట్రోలియం మిల్లును విస్తరించేపని, అక్కడ పద్దతులను ప్రవేశపెట్టడానికి మద్దతు ప్రభుత్వం 31 లక్షల రూపాయలను మంజూరుచేసినట్టు తెలుస్తున్నది.

ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ల పదవీ విరమణ వయస్సు

పెంచుతూ ఢిల్లీ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 2— ఐ. ఎ. ఎస్, ఐ. పి. ఎస్. ఆఫీసర్ల పదవీ విరమణ వయస్సును 55 నుంచి 58 సంవత్సరాలకు పెంచారు.

రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన మీదట కేంద్ర హోం మంత్రిత్వశాఖ జారీ చేసిన ఈ ఉత్తర్వు ఈ ఏడాది మే 25 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

అయితే సర్వీసు నిబంధనలనుసరించి 55 సంవత్సరాల అనంతరం అధికారి తనకు తానుగా పదవీవిరమణ చేయడంగాని లేక ప్రభుత్వం అయనను పదవీ విరమణ చేయించడం కాని జరగవచ్చు. అయితే రెండు సందర్భాలలోను మూడు మాసాలు ముందుగా నోటీసు మాత్రం ఇవ్వవలసి వున్నది.

కేంద్ర సర్వీసులలో పనిచేసే ఉద్యోగులందరి పదవీ విరమణ వయస్సును లోగడే 55 నుంచి 58 సంవత్సరాలకు పెంచారు.

హైదరాబాద్‌లో రబ్బర్ ఫ్యాక్టరి

పరశురామ ప్రీతి

—పది లక్షల రూపాయల నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 2—

హైదరాబాద్ సనత్‌నగర్ వద్ద పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రబ్బర్ ఫాక్టరి నిన్న ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమయినది.

ఈ అగ్ని ప్రమాదం నిన్న ఉదయం 9-30 గంటలకు సంభవించినది.

ఈ ఫ్యాక్టరీ అగ్నిశ్వాలలో కొన్ని మైళ్ళ మేరకు కన్పించినవి మనదేశంలో ఈ తరహా ఫ్యాక్టరీలలో యీ రబ్బరు ఫ్యాక్టరీలోని యంత్రాలాలాంటివి లేవట.

ప్రాణ నష్టం మాత్రం సంభవించలేదు.

మంటలను ఆదుపులో పెట్టడానికి ఎనిమిది ఫైర్ ఇంజనులు పనిచేసినవి. అయితే వీటి కొరత మూలంగా మంటలను అదుపులో కుదుటపడినది. రెండున్నర గంటల సేపట మంటలను అర్పగలిగారు. అయితే అప్పటికే ఫ్యాక్టరీ పూర్తిగా దగ్ధమయినది.

అగ్ని ప్రమాదం కారణం తెలియరావడం లేదు. నది లక్షల అస్తి నష్టపడినది.

బిండాపెస్టులో అంతర్జాతీయ ప్రదర్శనం

ఇండియా శాల హెచ్చుగా ఆకర్షిస్తున్నట్టు వార్త

న్యూఢిల్లీ, జూన్ 2— బుడాపెస్టు అంతర్జాతీయ ప్రదర్శనంలోని భారతీయ ప్రదర్శనశాలను కొన్ని వేలమంది హంగేరియన్ ప్రజలు సందర్శించారని ఇక్కడకు చేరిన వార్తలు తెలియజేస్తున్నవి

విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు శ్రీధర్మతేజ పథకం

విద్యుచ్ఛక్తి బోర్డు అంగీకారం

హైదరాబాద్, జూన్ 2— రామగుండం వద్ద 66 మెగావాట్స్ ఉత్పత్తిచేయు మూడు కేంద్రాలను నెలకొల్పడానికి పంపిణీదత్త వ్యక్తి పరంగా డాక్టర్ ధర్మతేజ పథకాన్ని రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ అంగీకరించినట్టు తెలుస్తున్నది

డాక్టర్ ధర్మతేజ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత నివారణకు ఈ పథకాన్ని సూచించినవి విషయం పాఠకులకు విదితమే

ఈ కేంద్రం నిర్మాణం కార్యక్రమం పూర్తిగా డాక్టర్ ధర్మతేజదేనని, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరిగిన విదన మాత్రమే విద్యుచ్ఛక్తి బోర్డు ప్రాతిపదికపై కొనుగోలు చేస్తుంది.

జేన్సన్నవి

బుడాపెస్టు ప్రదర్శనలో ఇండియా పాల్గొనడం ఇదే మొదటిసారి భారతీయ ప్రదర్శనశాలలోని వస్తువులను చూసి హంగేరియన్లు ఆశ్చర్య పడుతూవున్నారట ఇవి ప్రదర్శన స్థాయిలో వున్నవని వర్ణించినట్టు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

యూనివర్సిటీ విద్యార్థులు చిత్రకళా ప్రదర్శనంపట్ల ఆసక్తి చూపిస్తు పేరాలు కలలు సిల్పర్లు, చెప్పులపై మోజును వ్యక్తంచేస్తున్నారట.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 2—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 117 ఫారెన్‌హైట్ డిగ్రీలు ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ

విశాఖపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో మెకానికల్ ఇంజనీరింగ్‌లోని కాండ్‌విచ్ కోర్సుకు ప్రవేశములు (1963-64)

1 విశాఖపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో మెకానికల్ ఇంజనీరింగ్‌లోని కాండ్‌విచ్ కోర్సులో ప్రవేశానికి ఆంధ్ర రాష్ట్రంలోని 11 జిల్లాల విద్యార్థులైన అభ్యర్థులనుండి, నిర్ణీత పత్రాలలో దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు విశాఖపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రిన్సిపాల్ వారికి 30-6-1963 వ తేదీనగాని, అంతకు ముందుగానాని అందాలి.

2 మొత్తం అభ్యర్థులు సీట్లలో రాష్ట్రంలోని తెలంగాణ జిల్లాల కోసం (హైదరాబాద్ జిల్లా, హైదరాబాద్, నిజాం దరాబాద్ జంటనగరాలు గా)లో నివసించే అభ్యర్థులకు 4 సీట్లు కేటాయింపబడినవి. రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతానికి చెందిన నగరాలకోసం (అంటే హైదరాబాద్, నిజామాబాద్ జంటనగరాలు, హైదరాబాద్ జిల్లా) లో నివసించే అభ్యర్థులకు 2 సీట్లు కేటాయింపబడినవి.

3. దరఖాస్తు పత్రాలు ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, విశాఖపట్నం వారి వద్దనుండి పొందవచ్చును. దరఖాస్తు పత్రం వెల 50 నయాపైసలు ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, విశాఖపట్నం వారి కార్యాలయంలో చెల్లించి లేదా ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ విశాఖపట్నం వారి పేరట ఆ మేరకు క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్ పంపాలి. మనీఆర్డర్లు మరియు తపాలా బిళ్ళలు ఆమోదింపబడవు దరఖాస్తు పత్రాలకి పంపే అభ్యర్థనకోసం పాటు 15 నయాపైసలు తపాలా బిళ్ళలు అతుంచిన స్వీయ చిరునామాగల 9"×4" కవరు మరియు పోస్టల్ ఆదికారులచే జారీ చేయబడిన 60 నయాపైసల క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ పక్షంలో ప్రభుత్వం మారడానికి వీలైన ఆర్డరు జత పరచాలి. క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్ 1963 జూన్ ఒకటవ తేదీకి తర్వాత జారీ చేయబడినది కాకుండు. పై పద్ధతులకు అనుగుణ్యంగాను, ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, విశాఖపట్నం పేరుగల ఇతర అధికారుల పేరట పంపబడిన అభ్యర్థనలు కొట్టివేయబడవు. దరఖాస్తు పత్రాలకి ఒక పర్యాయం అమర్చబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

4 కోర్సు కాలపరిమితి నాలుగేళ్లు. అందులో ఒక ఏడాది విశాఖపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో శిక్షణ మరియు మూడేళ్లపాటు విశాఖపట్నంలో హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో కాండ్‌విచ్ కోర్సులో ఇండస్ట్రియల్ ఎప్రెంటిస్ శిక్షణ యివ్వబడును.

5 ప్రవేశానికి అర్హతలు :

(ఎ) ఈ కోర్సులో ప్రవేశానికి ప్రీ-ఎకనమిక్ కోర్సు ఎన్సిసి చెమిస్ట్రీ కాంపోజిట్ మాథమాటిక్స్‌తో కనీసం ఎస్ ఎస్ ఎల్.సి. పరీక్షలో కృతార్థులై వుండాలి లేదా పై పరీక్షేంపెడ్ కోర్సు పథకంక్రింద ఇంజనీరింగ్‌తో ప్రీ-సైన్సులాజికల్ కోర్సు యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశానికి అర్హతతో కృతార్థులై వుండాలి లేదా పబ్లిక్ సర్వీస్‌లో ప్రవేశానికి అర్హులై వుండాలి.

లేదా

(బి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన పై పరీక్షలో దేనికైనా సమానమైన పరీక్షలో కృతార్థులై వుండాలి.

6. వయోపరిమితి : ఈ కోర్సులో ప్రవేశం కోరు అభ్యర్థుల వయస్సు ప్రవేశంకోరు సంవత్సరం జూలై ఒకటవ తేదీనాటికి 15 ఏండ్లు నిండి యుండాలి. 21 ఏండ్లు మించరాదు

7. అన్ని అర్హతలు కలిగియున్న రక్షణ సిబ్బందికి చెందిన సైనికుల పిల్లలకు సామాన్య మినహాయింపును.

8. ఫీజు : ఈ కోర్సులో శిక్షణకానందే అభ్యర్థులు నుంచి ఎటువంటి ట్యూషన్ ఫీజు వసూలు చేయబడదు.

9. స్టైపెండ్సు : ఈ కోర్సులో శిక్షణకానందే 20 నుండి విద్యార్థులకు (ఎ) మొదటి రెండు సంవత్సరాలు, నెలకు రు. 40/- చొప్పున (బి) 3, 4 సంవత్సరాలు ఒక్కొక్కరికి నెలకు రు. 60/- చొప్పున స్టయిపెండ్ ఇవ్వబడును.

10. అభ్యర్థులు, వారికి తెలియజేయబడిన తేదీలలో, వారి స్వంత ఖర్చులతో విశాఖపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఇంటర్వ్యూకు హాజరు కావాలి.

11. ఇంకే విధమైన ఇతర వివరములు కావలసిన ప